# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 20 నవంబర్ 2023 : పేజీలు 20


## కండ్ల ముందే కనబడుతున్న అభివృద్ధి

- అయినా ప్రతిపక్షాల నీల్గుడేంది
- అభివృద్ధిని చూసి గెలిపించండి
- కాలనీ వాసులతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఓవైపు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కండ్లముందే కనబడుతుండగా ప్రతిపక్షాలు మాత్రం కండ్లులేని కబోతుల్లా మాట్లాడుతున్నారని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని వెంగళరావునగర్ డివిజన్ కళ్యాణ్‌నగర్ థీమ్‌పార్క్‌లో ఆదివారం నిర్వహించిన కార్తీకమాస వన మహోత్సవం కార్యక్రమంలో కాలనీ వాసులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్

మిగతా 2లో

## అభివృద్ధి చేసా ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం మనస్సుపెట్టి పని చేశానని, మరోసారి ఆశీర్వదించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బిజెపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు దాదావు 50 మంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృాఎద్ధి - సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేస్తామన్నారు. అభివృాఎద్ధిని మరిచి మత విద్వేషాలు రెచ్చగొడుతూ

మిగతా 2లో

## జీవితాలు బాగుండాలంటే బీజేపీని గెలిపించాలి



### మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్ల లోని అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సైబర్ కమ్యూన్ ,అపర్ణ సైబర్ లైఫ్, అపర్ణ సరోవర్, మంజీరా డైమండ్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన సమావేశంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి

మిగతా 2లో

## ఎన్నికలవేళ గాజులరామారంలో రౌడీఆగడాలు

- పట్టించుకోని పోలీసులు
- భూ కబ్జాదారులు ఏదేచ్ఛగా దాదాగిరి
- స్థానికంగా ప్రజలకు ఇబ్బందులు
- ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని బాధితులు విజ్ఞప్తి



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: ఎన్నికల వేళ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో రౌడీ మూకలు అరాచకం సృష్టిస్తూ దారుల స్వైర విహారం రాజ్యమేలుతోంది. అధికా రులందరూ ఎన్నికల హడావిడిలో ఉంటే భూ కబ్జాదారులు తమ తాము చేసు కున్న విధంగా రౌడీ మూకలను రంగం లోకి దింపి అరాచకం

మిగతా 2లో

## అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తున్నా నని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీ, సుందర్ నగర్ కాలనీ వాసులు నిర్వహించిన కార్తీక వన బోజనాల కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన భోజనాల సంద ర్భంగా అందరూ ఒకే చోట కలుసు కోవడం అభినంద నీయం అన్నారు. తాను వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిధిలో అనేక అభివృాఎద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.

మిగతా 2లో

# ఎన్నికలవేళ గాజులరామారంలో రౌడీఆగడాలు

**మొదటి పేజీ తరువాయి :**సృష్టిస్తు న్నారు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియో జకవర్గం లోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సర్వే నంబర్ 328లో ప్రైవేట్ స్థలంలో రెండు ఎకరాల పదిగోడు గుంటల స్థలం ఎన్నారై వి మహేందర్ రావు చెందిన స్థలాన్ని బి ప్రసాద్కు అగ్రిమెంట్ చేశారు ఈ స్థలానికి సుమారు కోటి రూపాయలుగా ఖర్చు చేసి రేకులతో బౌండర్ ఏర్పాటు చేశారు. దానికి గేటు ఏర్పాటు చేసి తాళం వేశారు అయితే గత ఆగస్టు మాసంలో ఇదే రౌడీ మూకలు అర్ధరాత్రి అరాచకాన్ని సృష్టించి సీసీ కెమెరాలు పగలగొట్టి జెసిబి హిటాచీలతో బౌండరీలను తొలగించి నానా బీభత్సం సృష్టించారు కోటి రూపాయలతో సమకూర్చిన ఆస్తిని సైతం ధ్వంసం చేసి అరాచక శక్తులు స్థానికంగా భయభ్రాంతులను గురి చేశారు. ఈ విషయమై సంబంధికులు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసినప్పటికీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండడంతో ఇదే అదనుగా చూసి ఇదే స్థలంలో మరొకసారి అర్ధరాత్రి అరాచకానికి తెగబడి బీభత్సాన్ని సృష్టించారు. ఎన్నికలవేళ ఇంత జరుగుతున్నా స్థానికులు ఏమాత్రం పట్టించుకోకపో వడంతో రౌడీ మూకల ఆగడాలు శృతి మించి పోయి వారికి తెలిసిందే వేదం అన్నట్లుగా తాము చేసిందే అసలు సిసలైన రాజ్యమన్నట్లుగా భూ కబ్జాదారులు అహంకార పూరితముతో ఆధిపత్యాన్ని కొనసాగించే విధంగా బుల్డోజర్, జెసిబి లతో సర్వేనెంబర్ 328 లోగోల స్థలంపై పడి ధ్వంసానికి తెగబడ్డారు. ఏర్పాటుచేసిన బౌండరీలను సైతం ధ్వంసం చేసి కోట్లాది రూపాయల ఆస్తికి నష్టం వాటిలే విధంగా తెగబడ్డారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నదా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భూ అక్రమాదారులపై ఉక్కు పాదం మోపాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఎల్బీనగర్ ఓటర్లను ఆకట్టుకున్న స్వతంత్ర అభ్యర్థి డా. వీరబోగ వసంత రాయలు భారీ ర్యాలీ

### సైనికులతో కలిసి శాతవాహన రాజు వేషాధారణతో అశ్వంపై ర్యాలీ

### బడుగుల సేవకుని కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్న డా. వీరబోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి డా. వీర బోగ వసంత రాయలు ఆదివారం వినూత్న రీతిలో భారీ ర్యాలీ నిర్వహించారు. సైనికులు, రాజ పరివారం వెంట రాగా అశ్వంపై శాలివాహన రాజు వేషాధారణతో స్వతంత్ర అభ్యర్థి డా. వీర బోగ వసంత రాయలు ఎల్బీనగర్ శ్రీ కాంతాచారి విగ్రహం నుంచి దిల్సుఖ్నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అభిమానులు, సామాజిక సేవకులు పాల్గొని స్వతంత్ర అభ్యర్థి డా. వీర బోగ వసంత రాయలు కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రాంత వాసిగా పేదల వైద్యునిగా పేరు గాంచిన తాను గత కొన్ని సంవత్సరాలుగా పేదల బస్తీలో వైద్య సేవలు అందిచండంతో పాటు సమాజ హితం కోరుతు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందుల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టానన్నారు. రాజకీయ నాయకుడిగా కాకుండా బడుగుల సేవకునిగా ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎన్నికల్లో సామాన్యులకు సైతం అవకాశం కల్పించే విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు తీర్పును ఇవ్వాలని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి అసువులు బాసిన ఉద్యమ పురిటి గడ్డ అయిన ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు బడుగుల సేవకున్ని అయిన తనను ఆశీర్వదించి సామాన్యుడే ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.

# బిఆర్ఎస్తోనే అభివృద్ధి

## తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్కుమార్గౌడ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేసే అభివృద్ధి ప్రధాత ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుదీర్రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్, శ్రీ మల్లికార్జున భక్త సమజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చి దిద్దిన సుధీర్రెడ్డి గెలుపు ద్వారా ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బిసి సంక్షేమ సంఘం సభ్యులు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం సభ్యులతో కలిసి సతీష్కుమార్గౌడ్ దేవిరెడ్డి సుధీర్రెడ్డిని గెలిపించాలని కోరుతు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని శివారు కాలనీలకు సైతం తాగు నీరు అందించిన సుధీర్రెడ్డి కాలనీల వాసుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని పార్కులను ఎల్బీనగర్లో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించి బడుగుల బలహీనవర్గాల అభిమాన నాయకుడిగా పేరు పొందారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం శివారు ప్రాంతమైన వనస్థలిపురం



తూర్పు కాలనీల వాసుల పాలిట తీవ్ర ఇబ్బందిగా మారిన ఇసుక లారీల అడ్డాను అక్కడ నుంచి తరలించి వారి సమస్యను పరిష్కరించిన సుధీర్రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం దేవిరెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈసందర్భంగా ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 55 కేజీ యూత్ విభాగంలో జి.యం రేవంత్కు రెండవస్థానం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలు పోస్టల్ కన్వెన్షన్ హాల్ చిక్కడపల్లిలో నిర్వహించారు. ఈ పోటీల్లో జింఖానా గ్రౌండ్ క్రీడాకారుడు, సీతాఫలమండి బీదల బస్తీకి చెందిన జియం రేవంత్ 55 కేజీ యూత్ విభాగంలో పాల్గొని స్నాచ్ 70 కేజి, క్లీన్ అండ్ జర్క్ 80 కేజీలు ఎత్తి రెండవ స్థానాన్ని సాధించాడు. ఇతడు సీతాఫలమండిలోని శ్రీ సాయి విద్యా వికాస్ కాలెజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కోచ్ శివకుమార్, హైద్రాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, కోచ్ రాజు, కోచ్ శ్రవణ్, జింఖానా పవర్ లిఫ్టింగ్ కోచ్ హేమలతకు ధన్యవాదాలు తెలిపాడు.

## జీవితాలు బాగుండాలంటే బీజేపీని గెలిపించాలి



**మొదటి పేజీ తరువాయి :** చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితాల్లో మార్పు రావాలంటే బిజెపి గెలవాలని, దేశం గర్వించదగ్గ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ప్రపంచం లోనే భారత దేశం విశేష ఖ్యాతి పొందిందన్నారు. . తెలంగాణ లోను ఈ సారి ప్రభుత్వం ఏర్పాటు చేసేంత మెజారిటీ సీట్లు సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృఎద్ధి కి స్థానికుడైన రవికుమార్ యాదవ్ ను గెలిపిచాలని కోరారు. ఈ నెల 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, తండ్రి బిక్షపతి యాదవ్ వరసత్వాన్ని పునికి పుచ్చుకొన్న వ్యక్తి గా, యువకుడిగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యం తో రాజకీయం లోకి వచ్చిన రవన్న లాంటి వ్యక్తులను గెలిపించి అసెంబ్లీ కి పంపిస్తే మనకు మంచి పాలకులు వస్తారని,ముఖ్యంగా యువకులు బాధ్యత తీసుకోవాలన్నారు. మనకు అండగా ఉండే వ్యక్తి సేవలు మనం వినియోగించు కోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, అపర్ణ సైబర్ కమ్యూన్ అధ్యక్షులు అమిత్ జైన్, అపర్ణ సైబర్ లైఫ్ అధ్యక్షులు సుబ్రమణ్యం,అపర్ణ సరోవర్ అధ్యక్షులు సతిందర్ రెడ్డి, మంజీరా డిమాండ్ టవర్స్.అధ్యక్షులు ప్రసాద్ గారు,అపర్ణ సైబర్ జోన్. అపర్ణ సైబర్ కమ్యూన్, అపర్ణ సైబర్ లైఫ్,అపర్ణ సరోవర్,మంజీరా డైమండ్ టవర్స్ కమిటీ మెంబెర్స్, గేటెడ్ కమ్యూనిటీ వాసులు, స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి :**తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్నందున సమస్యల పరిష్కారం, అభివృఎద్ధి పనులపై పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాననే విషయం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అందరికీ తెలుసునని అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 2014 కు ముందు, తర్వాత అభివృఎద్ధి ఎలా ఉందో కండ్ల ముందు కనిపిస్తుందని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో మరిన్ని అభివృఎద్ధి పనులు చేపట్టేందుకు మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, అధ్యక్షులు మంచారావు, కొండల్ రావు, బుచ్చిబాబు,, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసా ఆశీర్వదించండి

**మొదటి పేజీ తరువాయి :**

పగటివేషగాళ్ళల జనాలలో తిరిగే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి అభివృఎద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించే విధంగా పార్టీలో నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వినోద్, శ్రీను, మణికంఠ, సత్తిపండు, కార్తీక్, నవీన్, హేమంత్, వంశీ, వెంకటేష్, తేజ, నరేష్, దుర్గాప్రసాద్, శ్రీను (బేబీ), ప్రతాప్, రవి లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి దూదిమెట్ల సోమేష్ యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి యాదవ్, శిరీష ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు నరసింహ రాజు, లక్ష్మణ్ గౌడ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కండ్ల ముందే కనబడుతున్న అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి :** దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజా సంక్షేమం కోసం లెక్కకు మిక్కిలిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇన్ని చేస్తున్నా ప్రతిపక్షాలు మాత్రం ఏమీ చేయనట్లే మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కండ్లముందు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓట్లేసి తనను గెలిపించాలని కోరారు. కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీలో థీమ్ పార్కు ఇంత సుందరంగా తయారైందంటే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కృషి ఫలితమేనన్నారు. ఈ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి జీహెచ్ఎంసీకి అప్పగించి ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దేలా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, నాయకులు విజయ్, సత్యనారాయణ, అంబటి రామకృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్‌లో గడప గడపకు బిజెపి జెండా -గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో ఆదివారం దుర్గా నగర్, మాధవ నగర్ , డిఫెన్స్ కాలనీ లలో నిర్వహించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి . గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్కారు అవలంబించిన ప్రజావ్యతిరేక విధానాలే బిజెపి గెలువుకి బాటలు వేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గ నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, వెంకటేష్, సందీప్, వెంకటరెడ్డి, ఆనంద్, రవి చారి, రామకృష్ణ చారి, మాధవ నగర్ కాలనీ వాసులు మణిపాల్ రెడ్డి, రంగారెడ్డి, మల్లికార్జున్, శ్యాంసుందర్ రెడ్డి, విజయసేనారెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి, డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వైవి రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాము, బాలరాజ్, శోభన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అమర్నాథ్ వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ప్రమోద్ గౌడ్, వేణు గౌడ్, కార్తీక్, మనీష్, బాలం నాగేష్, బసంత్, మరియు నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికత సాంకేతికతతో గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్

### -హైదరాబాద్ నగరంలో తన మొదటి క్లినిక్ ప్రారంభం
### -ఆధునిక సాంకేతికతతో వినూత్న చికిత్సలు అందిస్తారు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆధునిక సాంకేతికత, వినూత్న చికిత్సలతో అందాల ప్రమాణాలను పునర్నిర్వచించే గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్ హైదరాబాద్ జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 36, నక్షత్ర కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమానికి నటి మరియు బిగ్ బాస్ ఫేమ్ హిమజ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించగా, ఫరెవర్ స్టార్ మిసెస్ ఇండియా తెలంగాణ 2023 వెంగళ నిఖిల మరియు షీ టీమ్స్ ట్రైనర్ లక్ష్మి పాల్గొన్నారు. గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్య, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ పవన్ కుమార్ నేతృత్వంలో హైదరాబాద్‌కు ఆధునిక సాంకేతికత మరియు వినూత్న చికిత్సలను తీసుకురావడం ద్వారా అందం ప్రమాణాలను పునర్నిర్వచించటానికి కట్టుబడి ఉంది. ఈ క్లినిక్ అత్యాధునిక సౌందర్య విధానాలను అందిస్తుంది. ఇంజెక్ట్ చేయగల ఫిల్లర్లు మరియు ఫేస్ లిఫ్టింగ్ విధానాలపై దృష్టి సారిస్తుంది. యవ్వనాన్ని మరియు ప్రకాశాన్ని పునరుద్ధరిస్తాయి. క్లినిక్ యొక్క నైపుణ్యం మరియు అనుభవజ్ఞులైన అభ్యాసకుల బృందం ప్రతి క్లయింట్ వ్యక్తిగతీకరించిన సంరక్షణను పొందుతుంది. వారి కావలసిన సౌందర్య లక్ష్యాలను సాధిస్తుందని నిర్ధారిస్తుంది. వారు సౌందర్య ప్రక్రియల రంగంలో తాజా పురోగతులను ఉపయోగించారు. వారిని ఈ ప్రాంతంలో మార్గదర్శకులుగా చేస్తారు. ఫ్లాగ్‌షిప్ ఆఫర్‌లతో పాటు, క్లినిక్ ఇంట్రావీనస్ వెల్‌నెస్ డ్రిప్‌ల పరిచయంతో అందం మరియు ఆరోగ్యానికి ప్రత్యేకమైన మరియు సంపూర్ణమైన విధానాన్ని తీసుకువస్తుంది. క్లయింట్‌లు హైదరాబాద్‌లో వెల్‌నెస్ డ్రిప్స్ యొక్క పునరుజ్జీవన ప్రయోజనాలను అనుభవించడం ఇదే మొదటిసారి. గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్ అనేది సైన్స్ మరియు అందం కలిసే ఒక అభయారణ్యం. క్లినిక్ యొక్క శ్రేష్ఠత, భద్రత మరియు క్లయింట్ సంతృప్తి కోసం నిబద్ధత. హైదరాబాద్‌లో అత్యాధునిక సౌందర్య పరిష్కారాలను కోరుకునే వారికి గో–టు డెస్టినేషన్‌గా వారిని వేరు చేస్తుంది.

## ఉద్యోగ విపణిలో ఎడ్యుటేక్ ప్రభంజనం



సోమాజిగూడా/మేజర్ న్యూస్:టెక్స్ అకాడమీ విద్యార్థులకు ఉద్యోగ విపణిలో విజయం సాధించడంలో సహాయపడే నిజ జీవిత అభ్యాస అనుభవాలను అందించే అద్భుతమైన లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో ప్రత్యేకమైన మరియు ధృవీకరించబడిన కోర్సులను అందించడం ద్వారా ఎడ్యుటేక్ ప్రపంచంలో ఎక్కువ ప్రభావాన్ని సృష్టించింది. ఆన్‌లైన్ లెర్నింగ్, క్లాస్‌రూమ్ లెర్నింగ్ మరియు ఎస్.ఎల్.పి ద్వారా నిపుణులైన శిక్షకుల పెద్ద సమూహం సహాయంతో ఫీల్డ్‌లోని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి టెక్స్ అకాడమీ విద్యార్థులకు సహాయపడుతుంది. టెక్స్ అకాడమీ తన నూతన 5 వ శాఖ ను సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసింది. టెక్స్ అకాడమీ సేల్స్‌ఫోర్స్, డేటా సైన్స్ మరియు మరెన్నో వంటి అధిక డిమాండ్ ఉన్న సర్టిఫైడ్ కోర్సుల ను విద్యార్థుల కి అందిస్తుందని టెక్ నిర్వాహకులు తెలిపారు. అకాడమీ ద్వారా ఇప్పటివరకు 8000 మందికి పైగా విద్యార్థులకు విస్తృతమైన జ్ఞానం మరియు ధృవీకరణ పొందడంలో సహాయం చేసింది. విద్యార్థులకు అపారమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించడానికి 250+ పైగా అత్యంత అర్హత కలిగిన పరిశ్రమ నిపుణులు ఆన్‌బోర్డ్‌లో ఉన్నారు. విద్యార్థి కెరీర్‌లో మార్పు తీసుకురావడానికి ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో 150+ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

## పక్కా ఆరు గ్యారంటీలు...



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాల్సిందిగా మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. ఆయన ఆదివారం సైదాబాద్ డివిజన్లోని కళ్యాణ్ నగర్,తిరుమల హిల్స్, హమాలీ బస్తి, భూలక్ష్మి నగర్,గాంధీ నగర్ లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. షేక్ అక్బర్ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీలను తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు వస్తాయో ప్రజలకు వివరించారు. షేక్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ పలు కాలనీలలో బస్తీలలో ఎంఐఎం ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేయలేదని కనీసం వసతి డేనేజ్ స్ట్రీట్ లైట్స్ మంచినీటి సదుపాయం లాంటివి కూడా చేయకుండా కేవలం ఓటు బ్యాంకు మాత్రమే అది కూడా ఓటర్లను వారి మాటలతో గారడి చేస్తూ ఓటర్లను వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే కచ్చితంగా ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అపార్టుమెంట్లలో ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్‌విఎస్‌ఎస్ వినూత్న ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్:ఉప్పల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తన ప్రచారాన్ని అపార్ట్మెంట్లో కాలనీలో వినూతనంగా చేపడుతున్నారు తాను చేసిన అభివృద్ధి వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మనసు దోచుకుంటున్నాడు. హబ్సిగూడ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వీధి నెంబర్ 8 లోని హైమావతి అపార్ట్మెంట్స్ లో డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తో కలిసి అపార్ట్మెంట్ వాసులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా వున్న చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ఈసారి మళ్ళీ అవకాశం కల్పించాలని కోరారు. నన్ను ఉప్పల్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆగిపోయిన అభివృద్ధి మళ్ళీ మొదలౌతుందన్నారు. ఈసారి ఉప్పల్లో ఎగిరేది బిజెపి జెండా అని ధీమా వ్యక్తం చేశారు.

**POSSESSION HANDING OVER LETTER/NOTICE.**

Please take the physical possession of Flat No.207, 2nd Floor " SRI SAI SRAVANI NILAYAM" in Plot Nos 86, 87, 88, 89 and 90, in Sy.No. 802, 806 and 807, situated at Beeramguda, Ameenpur (V), Patancheru Mandal, Medak District (presently Sangareddy District). It is further demanded you to pay the balance amount of Rs.7,90,000/- (Rupees Seven Lakhs Ninty Thousand Only), additional amount of Rs.1,50,000/- (Rupees One Lakh Fifty Thousand Only) towards Car Parking, Transformer, Manjeera Water and Lift, totaling to Rs.9,40,000/- (Rupees Nine Lakhs Forty Thousand Only) along with accrued interest for the period (10/04/2010 to 10/06/2023) @ of 18% P.A. amounting comes to Rs.21,99,600/- ( Rupees Twenty Eighty Lakhs Ninty Nine Thousand Six Hundred only) total amount Rs.31,81,900/- (Rupees Thirty One Lakhs Eighty One Thousand Nine Hundred Only), till 10/06/2023, failing to pay the above mentioned due amount, legal action will be initiated for recovery of the amount, adjustment, etc.,. Flat was completed long back as per the as per the specification mentioned in the agreement for completion of semi-finished Flat as per the time stipulated therein.

I am here with handing over the keys of the Flat to watchmen of the Apartment. Take the keys from him under proper acknowledgment with in fifteen days from the date of receipt of this notice. In spite of receipt this notice, if you fail take the physical possession of the Flat it is deemed that physical possession of the Flat is handover/received by you and you have no further claims what so ever in respect of the above Flat. Please take notice accordingly. I have already sent the possession handing over letter to you by RPAD, but the same is returned un served, hence this publication.

Y.V NARASIMHA CHARYULU
ADVOCATE.
For M/s. Sri Sravani Engineering IndustriesProp : M. Nagoor Rao.

**POSSESSION HANDING OVER LETTER/NOTICE.**

Please take the physical possession of G-10, Ground Floor " SRI SAI SRAVANI NILAYAM" in Plot Nos 86, 87, 88, 89 and 90, in Sy.No. 802, 806 and 807, situated at Beeramguda, Ameenpur (V), Patancheru Mandal, Medak District (presently Sangareddy District). It is further demanded you to pay the balance amount of Rs.2,90,000/- (Rupees Two Lakhs Ninty Thousand Only), additional amount of Rs.1,50,000/- (Rupees One Lakh Fifty Thousand Only) towards Car Parking, Transformer, Manjeera Water and Lift, totaling to Rs.4,40,000/- (Rupees Four Lakhs Forty Thousand Only) along with accrued interest for the period (10/04/2010 to 10/06/2023) @ of 18% P.A. amounting comes to Rs.10,49,400/- ( Rupees Ten Lakhs Forty Nine Thousand Four Hundred only) total amount Rs.14,89,400/- (Rupees Four Lakhs Eighty Nine Thousand Four Hundred Only), till 10/06/2023, failing to pay the above mentioned due amount, legal action will be initiated for recovery of the amount, adjustment, etc.,. Flat was completed long back as per the as per the specification mentioned in the agreement for completion of semi-finished Flat as per the time stipulated therein.

I am here with handing over the keys of the Flat to watchmen of the Apartment. Take the keys from him under proper acknowledgment with in fifteen days from the date of receipt of this notice. In spite of receipt this notice, if you fail take the physical possession of the Flat it is deemed that physical possession of the Flat is handover/received by you and you have no further claims what so ever in respect of the above Flat. Please take notice accordingly. I have already sent the possession handing over letter to you by RPAD, but the same is returned un served, hence this publication.

Y.V NARASIMHA CHARYULU
ADVOCATE.
For M/s. Sri Sravani Engineering IndustriesProp : M. Nagoor Rao.

**POSSESSION HANDING OVER LETTER/NOTICE.**

Please take the physical possession of Flat No.208, 2nd Floor " SRI SAI SRAVANI NILAYAM" in Plot Nos 86, 87, 88, 89 and 90, in Sy.No. 802, 806 and 807, situated at Beeramguda, Ameenpur (V), Patancheru Mandal, Medak District (presently Sangareddy District). It is further demanded you to pay the balance amount of Rs.2,90,000/- (Rupees Two Lakhs Ninty Thousand Only), additional amount of Rs.1,50,000/- (Rupees One Lakh Fifty Thousand Only) towards Car Parking, Transformer, Manjeera Water and Lift, totaling to Rs.4,40,000/- (Rupees Four Lakhs Forty Thousand Only) along with accrued interest for the period (10/04/2010 to 10/06/2023) @ of 18% P.A. amounting comes to Rs.10,49,400/- ( Rupees Ten Lakhs Forty Nine Thousand Four Hundred only) total amount Rs.14,89,400/- (Rupees Four Lakhs Eighty Nine Thousand Four Hundred Only), till 10/06/2023, failing to pay the above mentioned due amount, legal action will be initiated for recovery of the amount, adjustment, etc.,. Flat was completed long back as per the as per the specification mentioned in the agreement for completion of semi-finished Flat as per the time stipulated therein.

I am here with handing over the keys of the Flat to watchmen of the Apartment. Take the keys from him under proper acknowledgment with in fifteen days from the date of receipt of this notice. In spite of receipt this notice, if you fail take the physical possession of the Flat it is deemed that physical possession of the Flat is handover/received by you and you have no further claims what so ever in respect of the above Flat. Please take notice accordingly. I have already sent the possession handing over letter to you by RPAD, but the same is returned un served, hence this publication.

Y.V NARASIMHA CHARYULU
ADVOCATE.
For M/s. Sri Sravani Engineering IndustriesProp : M. Nagoor Rao.

# తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : డా.సి.రోహిణ్ రెడ్డి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అంబర్‌పేట నియోజకర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం బర్కత్‌పురలోని అంజయ్య పార్క్‌లో ఆయన వాకర్స్‌ను కలిసి మాట్లాడారు. పార్టీ సీనియర్ నేతలు దేవిరెడ్డి విజితారెడ్డి, ధనార్జున రెడ్డితో కలిసి ఆయన వాకర్స్‌తో మాట్లాడారు. అనంతరం కాచిగూడ డివిజన్‌లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్ తదితర నేతలతో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు మార్పుకోరుకుంటున్నారని చెప్పారు. అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు చేసిన అభివృద్ధి శూన్యం అని చెప్పారు. నియోజకర్గంలో ఎక్కడ చూసినా నాణ్యత లేని రోడ్ల నిర్మాణం వల్ల ఆయా బస్తీలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని చెప్పారు. అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నియోజకవర్గం లోని 5 డివిజన్లలో కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలన హయాంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పెద్ద మోసకారి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో ఘోరంగా విఫలం చెందారని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రజాస్వామ్యం ఉందన్నారు. అదే బీఆర్ఎస్ మరోసారి అధికా రంలోకి వస్తే కేసీఆర్, , కేటీఆర్, లేదా హిమాన్షు ముఖ్యమంత్రి అవుతారని, అదే కాంగ్రెస్ పార్టీలో అయితే పార్టీ ఆదేశానుసారంగా ఎమ్మెల్యేలు అంతా కలిసి సీఎల్పీలో ఎవరిని ఎన్నుకుంటే వారే సీఎం అవుతారని తెలిపారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది కనుకనే సీఎం అభ్యర్థులు ఎక్కువగా ఉన్నారని, అందులో ఎలాంటి తప్పు లేదన్నారు. అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, ప్రజలంతా బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. డిసెంబర్ 3న సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌ను ను వదిలి ఫాం హౌజ్‌కే పరిమితం కావడం ఖాయమని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రగతి భవన్ను ప్రజా ధర్బార్‌గా మారుస్తామని, తమ పార్టీ ప్రకటించిందని, 6 గ్యారంటీలతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

# అంబర్‌పేటలో బీజేపీ గెలుపు ఖాయం : సి.కృష్ణా యాదవ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: అంబర్‌పేటలో కాషాయ జెండాను ఎగురవేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్ తెలిపారు. ఆదివారం కృష్ణాయాదవ్ ఎన్నికల ప్రచార పాదయాత్ర గోల్నాక డివిజన్లోని వెంకటేశ్వర నగర్ ,వడ్డెర బస్తి నుండి ప్రారంభమైనది తిరుమల నగర్, మారుతి నగర్ ,న్యూ మారుతి నగర్, శంకర్ నగర్ ,కొత్త గంగానగర్, వరకు సాగింది ఈ పాదయాత్రలో బిజెపి గోల్నాకడివిజన్ కన్వీనర్ మూల రవీందర్ గౌడ్,కేసరి ,నర్సింగ్, రాము యాదవ్, రామచందర్, మహమ్మద్ సలీం ,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణంరాజు ఆర్విఎల్ రమేష్ కే రవీంద్ర, దామోదర్ నాయకుడు, మహమ్మద్ కాజా, చంద్రకాంత్ యాదవ్ , శీధర్ గౌడ్ , సునీల్ కుమార్ ఎస్ రాజేష్ బిఈశ్వర్ స్వప్న ,ప్రియ ,శోభనం, సావిత్రి శ్రీనివాస్ ముదిరాజ్ లతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులు కన్వీనర్లు, సీనియర్ నాయకులు బిజెపి శ్రేణులు విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ బిజెపి అభ్యర్థి కృష్ణాయాదవ్‌ని గెలిపించాలని కోరారు. ఎంతో అనుభవజ్ఞుడైన వ్యక్తి బీజేపీ అభ్యర్థి అని ఇంతకుముందు పది సంవత్సరాల కాలము తాను మంత్రిగా చీప్ విప్‌గా ఉన్నప్పుడు అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేసి ఈ నియోజకవర్గానికి ఎంతో మేలు చేశారని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం ద్వారా ఈ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో గొప్పగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కులాలకు మతాలకు అతీతంగా.. .అంబర్పేట్ నియోజకవర్గ ప్రజలందరూ ప్రజలంతా తన కుటుంబ సభ్యులని కృష్ణ యాదవ్ ...ప్రజలను ఓట్లను అభ్యర్థించి తనను ఆశీర్వదించాలని కోరారు.

# బర్రేల శిరీషాను బెదిరింపులకు గురిచేస్తే ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నట్లు- ఆవుల అరుణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థినిగా ఎన్నికల్లో నామినేషన్ వేసిన బర్రెల శిరీషాను స్థానికంగానున్న పార్టీల నేతలు ఆమెను బెదిరింపులకు గురిచేస్తున్నప్పటికి,కేంద్ర ఎన్నికల కమీషన్ మాత్రం తమకేమిపట్లనట్లుగా వ్యవహారించడం ఎంతవరకు సమంజసమని అరుణోదయ మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు,సంఘ సేవకురాలు ఆవుల అరుణ ప్రశ్నించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల అరుణ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగంలో కేంద్ర ఎన్నికల కమీషన్‌కు సర్వ హక్కులను కల్పించిందని, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న బర్రెల శిరీషాను కొన్ని పార్టీల నేతలు బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయనిమచ్చఅని ఆమె చెప్పారు. బర్రెల శిరీషాను ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా పోలీసుసైతం ఆమెకు తగిన అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం,నామినేషన్‌ను ఉపసంహరించుకోనందుకు ఆమెమీద ప్రధాన పార్టీల అభ్యర్థులనుంచి,వారి అనుచరులనుంచి బెదిరింపులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికి కేంద్ర ఎన్నికల సంఘం ఏమాత్రం పట్టించుకోకుండ ప్రేక్షక పాత్రను పోషించడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సంఘానికి విశేషమైన అధికారాలు ఉన్నప్పటికి, బర్రెల శిరీషా విషయంలోమాత్రం ఎన్నికల కమీషన్ ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతో శోచనీయమని ఆమె వాపోయారు. ఎన్నికల కమీషన్ ఇప్పటికైనా ఎన్నికల్లో నామినేషన్ వేసిన ఇండిపెండెంట్ అభ్యర్థులందరికి పోలీసు భద్రతతోపాటు వారు స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారంను నిర్వహించేవిధంగా పూర్తి ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేసేవిధంగా తగిన చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కమీషన్ కేవలం ప్రజల వాహనాలను ఆపివేయించి,వాహనాలను తనిఖీ చేయడం,ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల వివరాలపట్ల దృష్టిపెట్టడంతప్పా,వివిధ పార్టీల నేతలు,అభ్యర్థులు విచ్చలవిడిగా కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఎన్నికల ప్రచారం నిర్వహించడమేగాక ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్నప్పటికి పోలీసు యంత్రాంగంగాని,ఎన్నికల కమీషన్ అధికారులుగాని ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతో శోచనీయమన్నారు. గతంలో కేంద్ర ఎన్నికల కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన టి.ఎన్.శేషన్ ఎన్నికల కమీషన్ అధికారులను పూర్తిగా సద్వినియోగం చేసుకుని,ఎన్నికల కమీషన్ సత్తా ఏమిటో దేశంలోని అన్ని పార్టీల నేతలకు చుక్కలు చూపించారని, ఆయన తర్వాత వచ్చిన ఎన్నికల కమీషనర్లు నామమాత్రంగా స్పందిస్తున్నారుతప్పా, అప్పటి టి.ఎన్. శేషన్‌లాగా వ్యవహారించడంలేదని ఆమె వాపోయారు. . ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నప్పటికి, ఎన్నికల కమీషన్ మాత్రం ఓటర్లు స్వేచ్ఛగా ,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండ తమ ఓటును స్వచ్ఛంధంగా సద్విని యోగం చేసు కుంటున్నారా! లేదా అనే విషయాన్ని పూర్తిగా అధ్యా యనం చేయడంలేదని ఆమె ఆరోపిం చారు. వివిధ ప్రధాన పార్టీల నేతలు ఓటును డబ్బుతో,మద్యంతో ముడిపెట్టి,ఓటర్లను భయపెట్టి, ఓటర్లకు తాయిలాలు ఇచ్చి ఓట్లను దండుకుంటున్నారని,ఈ విధానంకు అడ్డుకట్ట వేయవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నామినేషన్‌ను వేసిన అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తున్న వారిమీద కొరఢా ఝుళిపించకపోతే కేంద్ర ఎన్నికల కమీషన్‌మీద నమ్మకం పోతుందని ఆమె చెప్పారు. ఎన్నికల్లో నామినేషన్ వేసిన వారిని బెదిరించడం, భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఒకవేళ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులే,వీరిని బెదిరిస్తే,వారు జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించి వారిమీద అనర్హత వేటు వేసేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం గట్టీ నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. కేంద్ర ఎన్నికల కమీషన్ వీరిమీద కఠిన చర్యలు తీసుకుంటేనే, దేశ ప్రజల్లో ఎన్నికల కమీషన్‌మీద పూర్తి భరోసా కలుగుతుందని,ఒకవేళ వీరిమీద ఏలాంటి చర్యలు తీసుకపోతే,ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలకు వత్తాసు పలికే కమీషన్‌గా విమర్శలను ఏదుర్కొవల్సి వస్తోందన్నారు.



ఇందిరాపార్కు వాకర్ అసోసియేషన్ ను కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ కల్సారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఐఎన్‌టీయూసీనేత అంజిరెడ్డి పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# పురానాపూల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బి.జె.పి.పార్టీ దేశాన్ని,హిందూవులను రక్షించే పార్టీఅని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్‌లో బి.జె.పి. పార్టీ విజయం సాధించాలంటే తప్పని సరిగ్గా కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి,తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్వాన్ బి.జె.పి. అభ్యర్థి టి. అమర్‌సింగ్ కోరారు. పురానాపూల్‌లోని పలు బస్తీల్లో ఆయన పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి,కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపిస్తే నియోజకవర్గంలో నెలకున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఆయన స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నేతలు శివయాదవ్, లక్ష్మినారాయణ, సత్యనారాయణ, దర్పల్లి నర్సింహులు,రమేష్ సంఘ సేవకుడు స్వరూప్‌కుమార్ జైస్వాల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు మద్ధతుగా ఎన్నికల రోడ్డు షోలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కెటిఆర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నాంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు మద్ధతుగా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. శనివారం సాయంత్రం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి చౌరస్తాలో ప్రత్యేకంగా రోడ్డు షోను నిర్వహించి, స్థానికులనుద్దేశించి రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తుందని,బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్ని రద్దుచేసి,ప్రజలను ముప్పుతిప్పలకు గురిచేస్తుందని, ఈ పార్టీ మాటలను ఏమాత్రం నమ్మవద్దని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్,బి.జె.పి. పార్టీలకు ఓటువేయకుండా బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థికే ఓటువేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్. నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల్లోని కంటి సమస్యలపై అవగాహన ఉండాలి

## - ఎల్ వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ మంజు భాటే - విజయవంతంగా ఐ కేర్ వాక్





హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ (వక్రీభవన లోపాలు) పై అవగాహన తప్పనిసరని ఎల్ వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సీనియర్ పీడియాట్రిక్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ మంజు భాటే తెలిపారు. చిల్డ్రన్స్ ఐ కేర్ వీక్‌లో భాగంగా ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని కల్లం అంజి రెడ్డి క్యాంపస్ దగ్గర చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంజు భాటే మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగిన ఈ వేడుకలు పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ పై అవగాహన కోసమేనన్నారు. ఎటువంటి కంటి సమస్య ఉన్నా తక్షణమే కంటి నిపుణుడిని సంప్రదించాలన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ ఉంటే టెలివిజన్ చూడటంలోనూ బ్లాక్‌బోర్డ్‌ను స్పష్టంగా చూడటంలోనూ ఇబ్బంది ఉంటుందన్నారు. తరచూ తలనొప్పి, కళ్ళు చిట్లడం, కళ్ళు పిసకడం తదితర సంకేతాలు ఉంటే సరైన కంటి సంరక్షణ తప్పనిసరన్నారు. ఇవన్నీ ప్రారంభ లక్షణాలు అన్నారు. రోగ నిర్ధారణ, చికిత్స చాలా ముఖ్యమన్నారు. ఒకటి, మూడు, ఐదేళ్ల వయస్సులో కంటి పరీక్షలు సిఫార్సు చేయనున్నామని చెప్పారు. అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్సులు రిఫ్రాక్టివ్ ఎర్రర్ ను సమర్ధవంతంగా పరిష్కరించగలవని తెలిపారు. ప్రిస్క్రిప్షన్‌లో మార్పులను పర్యవేక్షించడానికి రెగ్యులర్ ఫాలో అప్‌లు అవసరమన్నారు. పిల్లలలో రిఫ్రాక్టివ్ ఎర్రర్ పై ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సూచించిన ఈ నివారణ చర్యలు పాటించాలన్నారు. 1) స్క్రీన్ వినియోగం, శారీరక కార్యకలాపాలను బ్యాలెన్స్ చేయాలన్నారు. సురక్షితమైన స్క్రీన్ సమయం వయస్సును బట్టి మారుతుందన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ రెండేళ్ళలోపు పిల్లలను ఎలాంటి స్క్రీన్ స్పేస్ ఇవ్వకూడదని సిఫార్సు చేస్తోందన్నారు. ఎక్స్‌పోజర్‌ని రెండు, ఐదేళ్లలోపు పిల్లలకు రోజుకు ఒక గంట పర్యవేక్షించబడే స్క్రీన్ సమయం, 6 నుంచి 10 ఏళ్ల పిల్లలకు రోజుకు రెండు గంటల కంటే తక్కువకు పరిమితం చేయాలన్నారు. 2) పిల్లలు ప్రతిరోజూ కనీసం గంట పాటు ఆరుబయట గడపడం వల్ల వారి మయోపియా ప్రమాదాన్ని 14 శాతం పైగా తగ్గుతుందన్నారు. అందువల్ల పిల్లలు ఆరుబయట ఆటలు ఆడేలా ప్రోత్సహించాలన్నారు. 3) 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువుపై ఫోకస్ పెడుతూ 20 సెకన్ల విరామంతో ప్రతి 20 నిమిషాల దగ్గర పనిని బ్రేక్ చేయాలన్నారు. ఇది కంటిపై ఒత్తిడి తగ్గిస్తుందన్నారు. అసౌకర్యం నుంచి ఉపశమనానికి సహాయపడుతుందని తెలిపారు. 4) చదివేటప్పుడు 15 అంగుళాల దూరం, 60 డిగ్రీల కోణాం ఉండాలన్నారు. కంటిపై ఒత్తిడిని తగ్గించడానికి బాగా వెలుతురు ఉన్న పరిసరాలను ఎంచుకోవాలన్నారు.

# నగరంలో నిజాం రుచులు

## నిజామీ రుచులను ప్రారంభిస్తున్న ఏషియన్ నమ్రతా రెస్టారెంట్స్ ఎండి జాన్వీ నారంగ్



సోమాజిగూడా/మేజర్ న్యూస్: నగరవాసులకు నిజాం రుచులను అందించేందుకు బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఏఎన్ ప్యాలెస్ హైట్స్ లో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు ఏషియన్ నమ్రతా రెస్టారెంట్స్ సంస్థ ఎండి జాన్వీ నారంగ్ తెలిపారు. శనివారం ఏఎన్ ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన హైదరాబాదీ ఫుడ్ ఫెస్టివల్ పేరుతో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత నగరంలో ఇప్పటికీ నిజామీ రుచులు కొన్ని చోట్ల లభిస్తున్నాయని ట్రెడిషినల్ నిజామీ రుచులను కొత్త నగరవాసులకు అందించేందుకు ఈ ఫుడ్‌ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిర్యానీ వంటకాలతో పాటు ఖుర్బానీకా మీఠా, పాయ, ధమ్‌కా చికెన్, హలీంలతో పాటు 28 రకాల వంటకాలు ప్రదర్శించారు. నెల రోజుల పాటు ఈ ఫుడ్ ఫెస్టివల్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఎల్బీనగర్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా నే



కర్మంఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , మిద్దెల జితేందర్ , డివిజన్ ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ , గోపాల్ ముదిరాజ్ ,బద్రీనాథ్ గుప్తా అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ కి మధతుగా బైరమల్గూడలో గడప గడపకు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు రాష్ట్రంలో ఇటు ఎల్బీనగర్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే,ఆరు గ్యారెంటీ పథకాలు తప్పకుండా అమలు అవుతాయన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుజాత , అనసూయ గౌడ్ , వరలక్ష్మి , సరిత , భాగ్య , బరతమ్మ , తొకటి కిరణ్ , శివ, నారాయణ , రాము యాదవ్ , శివ, శ్రీకాంత్ గౌడ్ , లక్ష్మణ్ యాదవ్ ,హనుమంత్ రెడ్డి , జంగయ్య గౌడ్ , దిలీప్ రెడ్డి ,గడ్డం వెంకటేష్ ,నవీన్ రాజ్ ఇతరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు

## తమలపాకుల హర్షలత



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే వందరోజుల్లో వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. ఆదివారంమహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కేపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సోనియా గాంధీ మాట ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందని అన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చేసి చూపించమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని, కేఎల్‌ఆర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, నీలిమ, ఉషారాణి ,బాలమణి ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఇందిరా నగర్‌లో ఇందిరాగాంధీ జయంతి



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్ :ఇందిరాగాంధీ జయంతి సందర్బంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ పోచమ్మ గుడి దగ్గర కాంగ్రెస్ శ్రేణులు ఇందిరాగాంధీ జయతి వేడుకలు నిర్వహించారు . కార్యక్రమం లో శివ గౌడ్,కొండల్ రావు, బక్కు యాదవ్, బాబా గౌడ్, నాశ్రమ్మ, హేమ, సుక్కన్య, మాధవి, రాకేష్, పవన్ పటేల్, ఆర్వీ ముద్రాజ్, ఎల్ విజయ్ ముద్రాజ్ , మహేశ్వర్ గౌడ్,చింటూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ మలక్ పేట్ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో తీగల అజిత్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కచ్చితంగా తెలంగాణ లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని మలక్ పేట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓల్డ్ మలక్పేట్ డివిజన్లోని పలు కాలనీలు బస్తీలు పర్యటించారు.ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తీగల అజిత్ రెడ్డి అన్నారు. నాకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు.

# ఆరోగ్య సంరక్షణ కై అవగాహన వాక్



సోమాజిగూడా/మేజర్ న్యూస్:మారుతున్న జీవన విధానంతో అనారోగ్యాల భాదపడుతున్న నగర ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కలిగించేందుకు గరుడ వేగా ఆధ్వర్యంలో 5కే వాక్ నిర్వహించారు. ఐదు కిలోమీటర్ల మేర సాగిన ఈ వాక్ ను ప్రముఖ సినీ దర్శకుడు విఎన్ ఆదిత్య, సినీనటి మంజుష, గరుడవేగ వ్యవస్థాపకులు రాము దుర్వాసుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితే జీవనం సాగించే నగర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణకు వాక్ ఏ విధంగా దోహదపడుతుంది అనే అంశాలను వాగ్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. రోజులో కనీసం 15 నిమిషాల నడక అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుందని అన్నారు. లాజిస్టిక్స్ రంగంలో సేవలందిస్తున్న తాము సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ వార్షిక ఆదాయం 2700 లక్షల రూపాయలు...

సోమాజిగూడా/మేజర్ న్యూస్: లైఫ్ ఎస్సెన్షియల్స్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ ప్లేయర్ ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ 2023న జరిగిన దాని బోర్డు సమావేశంలో, 30 సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో, కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ. నుండి 17.11% పెరుగుదల ను నమోదు చేస్తూ క్యూ2 23లో 5712.55 లక్షల నుండి రూ క్యూ2, 24 లో 6689.71 లక్షలు కి పెరిగింది. ఈ బి ఐ టి డి ఏ 420.98% పెరిగి క్యూ 2 ,23 లో రూ. 211.11 లక్షల నుండి రూ క్యూ2 24 లో 1099.84 లక్షలు. కి పెరిగింది.సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన అర్ధ సంవత్సరంలో, కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ. నుండి 7.79% పెరిగింది. భవిష్యత్తు కోసం మా దృక్పథం సానుకూలంగానే ఉంది మరియు ఈ వేగాన్ని కొనసాగించడానికి మేము కట్టుబడి ఉన్నాము. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ. రూ. ఈ ఆర్థిక సంవత్సరంలో 2700 మిలియన్లు, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 15% బలమైన వృద్ధిని నమోదు చేసింది. మేము మా వ్యాపారాన్ని విస్తరించడాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ఈ ప్రతిష్టాత్మక లక్ష్యం నిరంతర వృద్ధిపై మా దృష్టిని ప్రతిబింబిస్తుంది.తమ విజయంలో కీలకపాత్ర పోషించిన తమ షేర్‌హోల్డర్‌లు, క్లయింట్లు మరియు అంకితభావం గల బృందానికి మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.



కాప్రా,మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఉప్పల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గెలువు గురించి వివిధ ఏరియాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేము కలిసిన ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా భారతీయ జనతా పార్టీని గెలిపిస్తామని నీతి నిజాయితీ గల పని చేసే నాయకుడు అయినటువంటి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గారు చట్టసభల్లో ఉండాలని అందరూ కోరుకుంటున్నారు అలాగే రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాడాలని ప్రతి ఒక్కరు ఘంటపదంగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ప్రచారంలో దూసుకుపోతున్న కారు
- అసోసియేషన్, కులసంఘాలతో జోరుగా సమావేశాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్పల్లి బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఎన్నికల ప్రచారం గత నెల రోజులుగా నిర్విరామంగా కొనసాగుతోంది. ఎన్నికల తేదీ దగ్గర పడుతుడడంతో బిఆర్ఎస్ పార్టీ తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓ వైపు కాలనీ అసోసియేషన్లు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూనే, మరో వైపు పాదయాత్రలు, రోడ్ షో లు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం బాలానగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో కలిసి రాజు కాలనీ, వినాయక్ నగర్, ఫిరోజ్ గూడ, దిల్ కుష్ నగర్ లలో రోడ్ షో నిర్వహించారు. భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని, ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను చూసి తనకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు. ....

## ఉప్పల్‌లో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



ఉప్పల్ మేజర్ న్యూస్ : లక్ష్మీనారాయణ కాలనీ లో ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కి మద్దతుగా ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ బసవరాజ్ బూతులలో ఇంటింటి ప్రచారం చేశారు, ప్రభాకర్ కి ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు, ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు ప్రభాకర్ కి కాలనీవాసులు పూర్తి మద్దతు తెలియజేయడం కలిగిస్తుందన్నారు , నవంబర్ 30 తారీకు నా జరిగే ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గంలో మరో మారు ఎన్ వి ఎస్ ప్రభాకర్ని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సింగారం కార్తీక్, బిజెపి ప్రధాన కార్యదర్శులు గొరిగి వెంకటేష్,వర్కల రాజేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు నరసింహ, రమేష్ వంజరి, మహిళా మోర్చా జిల్లా కోశాధికారి మద్దెల పద్మ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీరామ్ జ్యోతి, మైనార్టీ మోర్చా జిల్లా కోశాధికారి శ్రీధర్ల జాన్,యువమోర్చా నాయకులు విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం

- కదం తొక్కుతున్న కంటోన్మెంట్ • వార్డు 2లో లాస్యనందిత పాదయాత్ర • పాదయాత్రకు విశేష స్పందన
- భారీ ఎత్తున తరలివచ్చిన జన ప్రభంజనం • సంపూర్ణ మద్దతు ప్రకటించిన మైనార్టీలు, మహిళలు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ ను అభివృద్ధి పథంలో నడిపించిన గులాబీ పార్టీ వైపే జనమంతా ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి లాస్యనందిత తెలిపారు. ఎన్ని పార్టీలున్నా... ప్రజలంతా గులాబీజెండాకు జై కొడుతున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. రసూల్ పురా, ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తీలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లాస్యనందితకు స్థానిక ప్రజలు అద్వితీయమైన స్వాగతం పలికారు. డప్పుదరువులతో ఆ ప్రాంతం హోరెత్తింది. జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలు మిన్నంటాయి. లాస్యనందితను స్థానిక ప్రజలు భారీ గజమాలతో సత్కరించారు. వార్డు 2 పరిధిలోని పలుచోట్ల ఎక్కడికెళ్లినా లాస్యనందితకు అద్భుత స్పందన లభించింది. ముఖ్యంగా మైనార్టీలు, మహిళలు ఆమెకు సంపూర్ణ మద్దతు పలికారు. శాలువాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే బీఆర్ఎస్ కే ఓటేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. ఇతర పార్టీల నేతలు ఎన్ని కుట్రలు చేసినా జనమంతా తమ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం.. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన మంచి పనులే తనను గెలిపిస్తాయన్నారు. అందరి ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచి, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతానని లాస్యనందిత వెల్లడించారు. ఈ



పాదయాత్రలో బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, సీనియర్ నాయకులు దేవేందర్, టీఎన్ శ్రీనివాస్, ముజాయిద్ ఖాన్, నరేశ్, ముక్రం, కుమార్, ఆంజనేయులు, రఫీక్, రవూఫ్, శ్రీనివాస్, మోయిస్, ఇలియాస్, కలీం, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన గెలుపు కోసం వెంకటలక్ష్మి ప్రచారం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువును కాంక్షిస్తూ బిజెపి మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపిస్తే భవిష్యత్తులో కూకట్ పల్లి నియోజకవర్గం ఆదర్శంగా ఉంటుందన్న సంకేతాలు ఇస్తూ ప్రచారాన్ని చేస్తు న్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి ఒక్కెత్తతే కూకట్పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించి కూకట్ పల్లి ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో కీలక రాజకీయాల్లో ఉంటారని తెలిపారు.

## విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల విలేజ్ పరిధిలోని వెంకన్నహిల్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్గౌడ్ మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో కాలనీలో చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ తదుపరి జరగాల్సిన అభివృద్ధి పనులపై భరోసా ఇచ్చారు. గతంలో సహకరించినట్టుగానే ఇకముందు కూడా వెంకన్న హిల్స్ కాలనీవాసులకు సహకరిస్తూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కొలన్ హన్మంత్రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. భరగోని గణేష్గౌడ్, వి. ఇంద్రసేనారెడ్డి, డా. రమేష్, ఎం. రవి, దొంతి తిరుపతిరెడ్డి, కృష్ణమూర్తి, పి. మల్లేష్, ఎం.శ్రీనివాస చారి, జి. వెంకటరమణ రాజు, సత్యనారాయణ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి కోసం ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం ప్రతిరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పాదయాత్ర చేస్తూ, కార్యాలయాలు ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి. ఇందులో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 14 వ డివిజన్ లోని వెంకటరాయ నగర్ కాలనీ ఇంచార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ మనమందరం కలిసి పార్టీని మన నాయకుడిని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని చెప్పారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా జర్నలిస్ట్ కాలనీ, పార్వతి విల్లాస్ లో పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి కరపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ హామీలను తెలియజేసి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా అధ్యక్షురాలు ఇందిరా, 14 డివిజన్ ఇంచార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసులు, వర్మ రాజ్, మందూరి పరమేష్, లక్ష్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు దామా రామారావు, కొమ్మి చిరంజీవి, సుబ్బారావు సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి నిఫెస్టోలు జూట మాటలు మేనిఫెస్టో : రావుల శ్రీధర్ రెడ్డి

18



ఉప్పల్ మేజర్ న్యూస్ :కాంగ్రెస్ బిజెపి మోసపూరిత హామీలను తిప్పికొడతా మని వారి మేనిఫెస్టో అన్ని జూట మానిఫెస్టోలుగా ఉన్నాయని ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు రామంతపూర్ లోని బాబు యాదవ్ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు , ఇంకా మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు, గత తొమ్మిదేళ్లు తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో వీరి కంటికి కనబడడం లేదా , వీరి మేనిఫెస్టోలో పొందుపరిచిన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మబోరు అని ఆయన అన్నారు , కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి అయింది 90 వేల కోట్ల అయితే లక్ష కోట్లు రెండు లక్షల కోట్ల అవినీతి జరిగిందని నిరాధారమైన ఆరోపణ చేస్తూ పబ్బం గడువుకుంటున్నారు, ఒకపక్క కేంద్ర మంత్రులు స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ అవినీతి జరగలేదని చెప్తుంటారు తెలంగాణ రాష్ట్రంకు వచ్చే అవినీతి జరిగిందని మీరే చెప్తారు ఇక్కడే వీళ్ళ ద్వంద వైఖరి అర్థమవుతుందని ఆయన అన్నారు , ఇప్పటికే హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల్లో లక్ష డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో మరో లక్ష డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ప్రజలకి ఇస్తామని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల వారు కాపీ కొడు తున్నారని ఆయన తెలిపారు , గత తొమ్మిదేళ్లు లో భారతదేశంలో తెలంగాణ ప్రాంతంలో జరిగినంత అభివృద్ధి ఎక్కడ జరగలేదని ఆయన గుర్తు చేశారు ఎన్నో పారిశ్రామి వాడలు సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చి ఎంతోమంది యువతకి ఉపాధి కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వందని ఆయన అన్నారు కాంగ్రెస్ బిజెపి దొంగ హామీలను మోస పూరిత విధానాలను తిప్పి కొడతామని అన్నారు, ఉప్పల్ నియోజకవర్గం బండారు లక్ష్మారెడ్డిని గెలిపించి కెసిఆర్ కు బహుమతిగా ఇస్తామని వెల్లడించారు యువత అధైర్య పడవద్దని గెలిచేది బిఆర్ ఎస్ పార్టీ అని హ్యాట్రిక్ విజయం ఖాయంమని ఆశాభావం వ్యక్తంచేశారు బిఆర్ ఎస్ పతకాలను గడప గడపకు చెరవేయలని యువతకు పిలువు నిచ్చారు.

# అధికార పార్టీ మాయమాటలను నమ్మొద్దు..

**-ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి - జూబ్లీహిల్స్ డివిజన్,ఇందిరానగర్ బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అధికార పార్టీ మాయమాటలను నమ్మొదని ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ డివిజన్,ఇందిరానగర్ బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా చింతల మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దించాలని, తెలంగాణలో సాధికారత బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు జీహెచ్ఎంసి చేరాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ప్రజల్లారా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**-మీకు సేవకుడినై మీ రుణం తీర్చుకుంటా -రాజ్యాధికారం మన అందరి సొత్తు**

**-డబ్బు -మద్యం నేటి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి**

**-ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వీర భోగ వసంత రాయలు**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బి అర్ స్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి, కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకే, మేలు చేశాయని, పేదలను పట్టించుకున్న పరిస్థితి లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి సామాజిక కార్యకర్త వీరబోగ వసంత రాయలు విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల కు కట్టపెట్టడమే కాక, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను పెంచి, జిఎస్టి పేరుతో పన్నులు వేసి, పేద ప్రజలు నిత్యావసర సరుకులు కొనలేని దౌర్భాగ్య పరిస్థితి కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్టంలో బి అర్ స్ ప్రభుత్వం ఈ పదేండ్ల కాలంలో ఏ ఒక్క పేద, బడుగు బలహీనర్గాల వారికి, రేషన్ కార్డులు, పక్క ఇండ్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృాఎతి, ఉద్యోగాలు, ఇవ్వడంలో మోసం చేశారని అన్నారు. మళ్ళీ కొత్త హామీలతోముందుకు వస్తున్నారని, నమ్మి మోసపోవద్దని కోరారు. నేను 20 సంవత్సరాలుగా వైద్య వృాఎత్తిలో కొనసాగుతూ సామాజిక కార్యకర్తగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నేడు రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయని మద్యం డబ్బులు ప్రభావితం చూపిస్తున్నాయని అన్నారు. వాటి నుంచి ఓటర్లు బయటికి వచ్చి సమాజ శ్రేయస్సు కొరకు సేవకుడిలా పనిచేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. ప్రజాసేవ చేయాలను తలంపుతో ప్రజల ముందుకు వచ్చానని నేడుఅధికారం సొత్తుగా మారిందని, తిరగరాసి రాజ్యాధికారం అందరి సొత్తుగా మార్చుకోవాలని తెలిపారు. నేటి ప్రభుత్వాలు యువతకు ఉపాధికల్పించడంలో విఫలమైనాయని, విద్య వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు ప్రజలగొంతు వినిపించేందుకు, చట్ట సభల్లో పాలకులను నిలదీసేందుకు చట్టసభలకు, పంపాలని ప్రజలను కోరారు. పోలింగ్ బూతులు దాకా వారిని తీసుకువచ్చి, ప్రత్యర్థి వర్గాలు వారికి కలిగించే అనేక అద్భుత కల్పనలను, వారికి కలిగించే భ్రమలను చెదరగొట్టి, వారితో నాకు కేటాయించిన కుట్టు మిషన్ గుర్తుపై ఓట్లు వేయించి, నన్ను అఖండ మెజారిటీతో గెలిపించగలరని మరొక్కసారి చేతులు జోడించి మొక్కుతూ, శిరస్సు వంచి వేడుకుంటూ, మిమ్మల్ని అందరిని కోరుతున్నాను

# ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రనికి శ్రీరామరక్ష

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్షా అని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిఅన్నారు. ఆదివారం ఆర్కే వురం డివిజన్హరి వురి కాలనీ కాలనీ కి చెందిన దాదావు 100 మంది నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గానికి ప్రవేట్ సంస్థలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించమన్నారు. రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్షాన్ని అన్నారు. నాయకులు గొడుగు శ్రీనివాస్,చేరిన వారిలో బాబా గౌడ్, సాగర్ ,అనిల్ ,మహ్మద్ అజీమ్, మహమ్మద్ హజారుద్దీన్ ,అబ్దుల్ నాది ,యూసుఫ్ పాషా, చంద్రారెడ్డి, రవీందర్, ఆదిత్య, వంశీ ,మహమ్మద్ రఫీ పెద్ద ఎత్తున చేరారు.

# బిఆర్ఎస్ పార్టీలో యూసుఫ్‌గూడ లక్ష్మీ నర్సింహ నగర్‌కు చెందిన యువకులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ క్యాంపు కార్యాలయం లో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ రాజేష్ అద్వర్యం లో యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మి నర్సింహ నగర్ కు చెందిన యువకులు మాగంటి గోపీనాథ్ సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారందరు కి రోల్ మోడల్ గా మాగంటి గోపీనాథ్ ఆకర్షిస్తున్నారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ 50 మంది సభ్యులు కి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ అందరు తప్పని సరిగ్గా ఓటు హక్కు ని వినియోగించుకోవాలని, దేశానికి నిజమైన నాయకుడు ఎంతో అవసరం అని, సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృాఎద్ధికి కృాఎషి చేయాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొత్తం గులాబీమయం తో ముందుగానే విజయ సంకేతాలు తెలువుతున్నట్టు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరినవారు వెంకటేష్ గౌడ్, మురళి మోహన్ గౌడ్, సత్యమ్మ, సుశీల, దయానంద్, రాజు, మల్లేష్, శివ, సాయి, మిత్ర బృాఎందం ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముధిరాజ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు బసవరాజు తధితరులు పాల్గొనారు.

# మలక్ పేట్ గడ్డపై కాషాయం జెండా...



హైదరాబాద్ మేజర్ న్యూస్ : తమ ఓటు కమలం గుర్తుకు ఓటు వేసి మలక్ పేట్ గడ్డపై కాషాయం జండా ఎగరవేయాలని మలక్ పేట బీజెపి అభ్యర్థి సం రెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ముసారం భాగ్ డివిజన్లోని ఇంద్రానగర్ బస్తీలలో పర్యటించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎంఐఎం ఆగడాలకు అడ్డు కట్ట వెయ్యాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా చెప్పారు గత 15 సంవత్సరాలుగా ఎంఐఎం అభ్యర్థి మలక్ పేట్ నియోజకవర్గం ఎలాంటి అభివృాఎద్ధికి నోచుకోలేదని ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. ఈసారి కచ్చితంగా మలక్ పేట్ లో కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సూర్య
సోమవారం
20 నవంబర్ 2023

# పదేళ్ల అవినీతి పాలనను.. పదేళ్ల అహంకార పాలనను తరిమికొట్టాలి

● సీపీఐ నారాయణ ● రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలిపించారు....ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించండి

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : పదేళ్ల అవినీతి పాలనను.. పదేళ్ల అహంకార పాలనను తరిమికొట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మాదాపూర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ కావేరి హిల్స్ లో సిపిఐ పార్టీ నారాయణతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణ మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్ర కోట్లాదిమంది ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పేరుతో లక్షల ఎకరాల భూమిని దోచుకున్నారని, కొడుకు కేటీఆర్ అల్లుడు హరీష్ రావు, కూతురు కవిత, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అందరు కలిసి రాష్ట్రాన్ని దోచుకొని లక్షల కోట్ల రూపాయల అప్పు ప్రజలపై భారం వేశారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని, వామపక్షాల పార్టీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రెండుసార్లు కార్పొరేటర్ గా ఆశీర్వదించారు. మీ ఇంటి బిడ్డగా ప్రతిరోజు అర్ధరాత్రి సమయంలో అందుబాటులో ఉన్నా. డివిజన్ లో డ్రైనేజీతో పాటు రోడ్లు వీధిలైట్లు, ఇలా ప్రతి పని చేశానని, మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి. గెలిచిన తర్వాత మాదాపూర్, చందా నాయక్ తండ , అయ్యప్ప సొసైటీ, గూగుల్ ట్రస్ట్ భూముల సమస్య పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తా. ఢిల్లీ సుప్రీంకోర్టు లో కేసులను కొట్టి వేసే విధంగా న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతా. 30వ తారీఖున హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించండి.



# బేగంపేటలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు పాల్గొన్న బండి రమేష్.




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ లో కీ.శే. మాజీ ఎమ్మెల్యే ఆర్ ఎం మనోహర్ సతీమణి సుజాత మనోహర్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్ ముఖ్య అతిథి హాజరై ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మనోహర్ అతని కుటుంబ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీరంగం, డివిజన్ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు బాలకృష్ణ,, విశ్వశేరావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ భవనంలో ముదిరాజ్ సంఘం సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ముదిరాజ్ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ముదిరాజుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కొందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా వచ్చాయని, రాని వారు నిరుత్సాహ పడకూడదని, వారికి కూడా తప్పకుండా వస్తాయని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంకు 100 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మీరు చూస్తారని తెలిపారు. ముదిరాజ్ సంఘం వారు ప్రధానంగా వారి సంఘానికి సంక్షేమ సంఘం భవనం లేదని వారి దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చెమ్మ సాయి కుమార్ ముదిరాజ్, ఐలయ్య ముదిరాజ్, ముదిరాజ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, కృష్ణమూర్తి, రాజేశ్వర్, శ్రీనివాస్, వెంకటేష్, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య ఉపేందర్, నరసింహ, వెంకటేష్, సిద్ధులు, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



# గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజాసింగ్‌కు స్థానికులనుంచి విశేష ఆదరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ శనివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి వచ్చే ఏన్నికల్లో తిరిగి తనకే ఓటువేసి మూడోసారి గెలిపిస్తే, తప్పకుండా నియోజకవర్గంలో సమస్యలన్ని పరిష్కరిస్తానని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ స్థానికులను అభ్యర్థించారు. కాంగ్రెస్,బి. ఆర్.ఎస్. పార్టీలను నమ్మవద్దని, ఈ పార్టీలవల్ల ఒరిగేది ఏమిలేదని,రాష్ట్రంలో వచ్చేది బి.జె.పి. ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్,బి.జె.పి. నేత గోవింద్ రాఠి, విక్రంగౌడ్,రవీందర్ సింగ్,పలువురు బి.జె.పి. నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గులాబీవనమైన కంటోన్మెంట్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తరవున బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత పాదయాత్ర నిర్వహించారు. బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఓల్డ్ మడ్ ఫోర్డ్, బజార్ గల్లీ, దోభీఘాట్, గాంధీ నగర్, శ్రీరాంనగర్, అంబేద్కర్ నగర్, కట్టకింద బస్తీ లో క్యాంపెయిన్ చేశారు. బీఆర్ఎస్ గెలిస్తే కంటోన్మెంట్ ను రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని నివేదిత తెలిపారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు సచ్చు, మధు పటేల్, ఆశిష్ కుమార్, లడ్డూ, దిలీప్, శ్రీకాంత్, పరశురామ్, చిన్న, సూరి, అశోక్, స్వప్న, సబిత, గాయిత్రి, గీత, స్వర్ణ, ఉమేశ్, వినోద్, నిఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మహిళ సాధికారత బిఆర్ఎస్ తోనే సాధ్యం

## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట డ్వాక్రా సంఘాలతో చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల రఘునాథ్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద మహిళలకు ఇస్తున్న కేసీఆర్ కిట్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ , ఒంటరి మహిళకు పెన్సన్ పథకాలు గురించి వివరించారు. 30 తేదీన మీ అమూల్యమైన ఓటును మీ కుటుంబ సభ్యులతో కారు గుర్తుకు వేయించి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గా అరెకపూడి గాంధీని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.



## గిరిజన హక్కులను కాలరాస్తున్న సర్కార్ -మధు యాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ ట్రైబల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తూ పోడు భూములకు పట్టాలివ్వకుండా, గిరిజనులపై దాడులు చేపిస్తున్న ఈ గులాబీ సర్కార్ని తరిమికొట్టాలని అన్నారు. గత రెండు నెలల కింద గిరిజన మహిళపై ఎల్బీనగర్ గడ్డమీద జరిగిన పోలీసుల దాడిని ఖండించకపోవడం సరి కదా కనీసం స్పందించకపోవడం ద్వారా గిరిజనులపై వీరుకున్న గౌరవం ఏపాటిదో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లయ్య నాయక్, ప్రకాష్ రాథోడ్, తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## మధు యాష్కీ గౌడ్ కే మా మద్దతు
## - తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఏఐసీసీ సెక్రెటరీ, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి గెలువు కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఉద్యమకారులు తమ తమ పరిధులలో కాంగ్రెస్ పార్టీ గెలువుకై కృషి చేస్తామని, సోనియా గాంధీ చొరవ వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కూడా సామాన్య ప్రజలకు బడుగు బలహీనవర్గాల ప్రజలకు న్యాయం దక్కలేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందలేదని, నిరసనగలాలను అణచివేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ విధానాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మొదటి నుంచి ప్రజల ఆకాంక్షల వునాదిగా తెలంగాణ ఉద్యమకారులు పోరాడుతూనే ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ రామగిరి ప్రకాష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలు ప్రజల మన్ననలను చూరగొంటున్నాయని తెలిపారు. తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తిస్తామని, రాహుల్ గాంధీ హామీతో సహా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల నివాస స్థలాన్ని ఇస్తామని ప్రకటించడం ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేసిందని అన్నారు. అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం ఉద్యమకారులందరూ కృషి చేస్తారన్నారు. గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని తెలియజేశారు. తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ డాక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసమై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, తెలంగాణ ఉద్యమకారులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల గౌరవ భృతిని కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులను గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోఆర్డినేటర్ గుర్జని వెంకటేశం గౌడ్, అంతటి ధనుంజయ గౌడ్, టీజేఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, క్రొత్త రవి, శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ భోలక్‌పూర్ లో ప్రచారం చేసారు. అన్నిబస్తీల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అంజన్‌కుమార్ వివరిస్తున్నారు. కాంగ్రెస్ పథకాలపై ప్రజల్లో ఆదరణ వస్తుందని ,నమ్మకం కుదురుతుందని అంజన్ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటువేసి తనను గెలిపించాలని అంజన్ ప్రజలను కోరారు.
**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## ప్రతిభా పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :జీవీఆర్ కల్చర ల్ ఫౌండేషన్(ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి) ప్రతిభా నగదు పురస్కారాలను డా.కేవీరమణాచారి ఏసీగార్డ్స్‌క్యాంపు కార్యాలయంలో ప్రదానం చేసారు. డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.లంక లక్ష్మీనారాయణ సాంస్కృతిక రంగం, బి.నర్మలాప్రభాకర్ నృత్యం, రఘుప్రోలు శివశంకరాచార్యులు విద్యారంగం, బేబి నేహశ్రీ ఓంప్రద భీశెట్టి పురస్కారాలను అందుకున్నారు. కే.యామినిదేవి,రి ంగుసైదులు, డా.కత్తివెంకటేశ్వర్లు, వీ.ఏడుకొండలరావులకు పురస్కారాలను ప్రకటించారు. డా.పులివర్తి కృష్ణమూర్తి, సయ్యద్ జానీ బాషా,ఆర్.శ్రీలక్ష్మి, రావూరి వెంక టేశ్వరరావులు అతిథులుగా హాజరయ్యారు. పురస్కార గ్రహీతలను అభినందించారు.6అంకెల జీతం పై ఆశ, 5పంచేద్రియాలపై ఆసక్తి భౌతికప్రపంచమే లోకంగా జీవించడం, 4చక్రాల కారు కొనలాలనే ఆరాటం, 3త్రిబుల్ బెడ్‌రూం ఫ్లాట్ కావాలని కలలు, 2తల్లిదండ్రులు, అత్తమామలులేకుండా భార్యాభర్తలు ఇద్దరే ఉండాలనే దురాశ, 1ఒకరే సంతానం--ఇలా ఉంది లోకపుపోకడ అని డా.కేవీరమణాచారి అన్నారు. వీటికి వ్యతిరేకంగా ఆధ్యాత్మిక నైతిక జీవితంపై మనిషి ఆసక్తినిపెంచుకోవాలని సూచించారు.

## చర్లపల్లి డివిజన్‌లో చట్ పూజలో పరమేశ్వర రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్ లో జరుగుతున్న చట్ పూజలో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు. చట్ పూజ ట్రస్ట్ ఆహ్వానం మేరకు అక్కడ జరుగుతున్న ప్రత్యేక పూజకు ఆయన హజరయ్యారు. సకల మతాలు సుఖంగా నివసించే ప్రాంతం ఉప్పల్ అని... మినీ ఇండియా ఉప్పల్ ను మరింత ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పైన పోరాటం చేసే పార్టీ బిజెపీ



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో డివిజన్లో పలు కాలనీలకు సంక్షేమ సంఘం అభ్యర్థులను కలిసి ప్రజల కోసం నిత్యం పోరాడే బిజెపి పార్టీకి ఓటు వేయమని ప్రజానీకాన్ని కోరారు కాలనీలో విస్తృత ప్రచారం బీడీఎల్ కాలనీ. హైకోర్టు కాలనీ. భాగ్యలత కాలనీలలో. పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు ఒక్కసారి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి . మీ అమూల్యమైన ఓటు వేసి మన బీజేపీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ లోని పలు ప్రార్థనా మందిరాలను ఉప్పల్ కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి సందర్శించారు. చర్చ్ లలో జరుగుతున్న ప్రార్థనలతో పాటు గుడిలో జరుగుతున్న పూజలను పాల్గొన్నారు. ఉప్పల్ అంటేనే మినీ ఇండియా అని... అన్ని రకాల ప్రాంతాలు, మతాలు వారు ఇక్కడ ఉంటారని... అందరం కలిసి ఉండేలా, ఉప్పల్ ప్రజలు సుఖశాంతులతో ఉండేలా ఉండాలని కోరుకున్నట్లు రజితా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కల్వరి టెంపుల్‌లో మంత్రి కేటీఆర్ ప్రత్యేక ప్రార్థనలు



మియాపూర్,మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని,మరోసారి కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు జరగాలని ఆదివారం మియాపూర్ కల్వరీ టెంపుల్ లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ రావుతో కలిసి మంత్రి కేటీఆర్ ఉదయకాలపు ఆరాధనలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కల్వరీ టెంపుల్ అధినేత బ్రదర్ సతీష్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల సహకారంతో ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ ఎస్ గెలుస్తుందని, అన్ని సంఘాలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలంతా బీఆర్ఎస్ వెంట ఉన్నారని అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని, కూకట్ పల్లిలో కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్రైస్తవ సమాజాన్ని కేటీఆర్ కోరారు.



డా.తండ హరీష్‌గౌడ్ రచించిన 'గాలిలేని చోట'కవిత్వం ఆవిష్కరణ సభ సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో జరిగింది.తగుళ్ళగోపాల్, అరుణాంక్‌లత,పుప్పాల శ్రీరామ్,అనంతోజు మోహనకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**




ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పూసరాజు కు ఆదరణ పెరుగుతుంది. బీజేపీ అభివృద్ధి మేనిఫెస్టో ,పూసరాజు నాయకత్వంపై నమ్మకంతో 100మంది యువకులు శ్యామ్‌నేతృత్వంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు మాట్లాడుతూ ముషీరాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. రాహల్,మద్దూరి శివాజీ, నరేశ్, రవి,భాస్కర్‌రెడ్డి,విజయ్,హరి, కోటేశ్, సాయిచరణ్‌కాలనీ సాయికృష్ణ, పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



రాంనగర్ డివిజన్ శ్రీరాంనగర్,సంజయ్‌నగర్,కమాన్‌బస్తీలో మహాలక్ష్మి పథకం గూర్చి ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం అంజన్‌కుమార్ యాదవ్ బస్తీవాసులకు వివరించారు. కే.ఆనందరావు, టి.విష్ణు, గంగాధర్, రవికుమార్,ప్రేమం,హరిక్రిష్ణ,మురళి,నర్సింగ్,శేఖర్, శ్రీధర్,పవన్,అంజియాదవ్, నరేశ్,లోకేశ్‌యాదవ్ ,రవి పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## హాఫీజ్ పెట్‌లో గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం






హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోనీ ప్రకాష్ నగర్, హుడా కాలనీలోడివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాంధీ కి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీ ప్రజలకు గౌతమ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేతని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు, వాళ్ళ హరీష్ రావు , మిద్దెల మల్లారెడ్డి ,లక్ష్మారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , వెంకటేష్ గౌడ్, శేకర్ గౌడ్ ,రామకృష్ణ గౌడ్, ధాత్రి నాథ్ గౌడ్ , మనోహర్ గౌడ్ ,భాగ్యలక్ష్మి ,సాదిక్, సుదీష్,ప్రవీణ్ గౌడ్, భాస్కర గౌడ్, ప్రవీణ్ గౌడ్ ,బాబు గౌడ్ , జమీర్, నాగరాజు, సాబేర్, వినోద్ కుమార్ , రాజు ,జ్ఞానీ , జామీర్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కాప్రా, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో గడప గడప ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి. ప్రచారంలో భాగంగా కాలనీవాసులను చిరునవ్వుతో పలకరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రత్యేకతను ప్రజలకు వివరిస్తూ రూ. 400/- లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 3000, ప్రతి ఇంటికీ రూ. 15 లక్షల వరకు ఆరోగ్య భీమా ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే అభ్యర్థి గెలుపుకు వజ్రాయుధాలని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీ అసోసియేషన్ వారు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి సంపూర్ణ మద్దతు



తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ నాయకులు రామ్ మోహన్ రావు, కోటిరెడ్డి, శ్రీరామ్ మూర్తి, రామ్ రెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరెడ్డి, యాదవ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, త్రినాథ రావు, మాలాద్రి, మాధవ రావు, అశోక్ రెడ్డి, సుబ్బారెడ్డి మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన అన్నమయ్య సంకీర్తనామృతం





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పవిత్ర కార్తీకమాసములో కార్తీక పంచమి తిథి పురస్కరించుకుని శివకేశవుల, పద్మావతి అమ్మవారి స్మరణలో అన్నమయ్య పరివారము; సాకెట్ హిందూ ధార్మిక సమాజ్ వారి నిర్వాహణలో స్థానిక కాప్రా సాకెట్ కాలనీ గణపతి దేవాలయం ప్రాంగణములో నిన్న శనివారం 'అన్నమయ్య సంకీర్తనామృతం' భక్తి సంగీత కార్యక్రమం జరిగినది. అన్నమయ్య సంకీర్తన చూడామణి ఎన్‌సి శ్రీమతి .. శ్రీదేవి (తిరుపతి), శ్రవన్ తమ మధురమైన గళంలో కీర్తనలు పాడి శ్రోతల మన్ననలు పొందారు. సర్వశ్రీ మహావాది వాసు శాస్త్రి (వయోలిన్), బి. జనార్ధన (మృదంగం), సి. సాయిరాఘవచరణ్ (తబలా) తో సహకారం అందించారు. అన్నమయ్య పరి వారం సభ్యులు యనమండ్ర వెంకట కృష్ణయ్య, కే. వి. సుబ్రహ్మణ్యం, ఆకుండీ మురళీకృష్ణ, శ్రీలక్ష్మి, చావలి గోపాలకృష్ణ , ధార్మిక సమాజం చల్లాపల్లి గోపాలరావు పాల్గొని చివరలో కళాకారులను శాలువలతో ఘనముగా సత్కరించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీల అమలు : కె.యం. ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఒక్క సారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని కె.యం. ప్రతాప్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్మిక నాయకుడు చింతల నాగరాజ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరూ సమిష్టిగా కృషిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



# ఘనంగా ఛట్ పూజ మహెూత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛట్ పూజలో మహోత్సవంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ బీహార్, జార్ఖండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ. ఛట్ పూజను దళ ఛట్, ఛతి, సూర్య షష్ఠి అని కూడా అంటారని తెలిపారు. ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటని, భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తామన్నారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాదించి, దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 28వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆవుల రాము యాదవ్, మాజీ ఎంపీటీసీ సంద్ర వెంకటేశ్వర్ రావు, 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభా రాణి, రాజేష్, జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్,దినేష్, రామ్ పర్వేష్, కమలేష్, మనోజ్, ఆయుష్, శ్రీనివాస్ రెడ్డి,పూర్ణ, మధు, మోహన్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి చెరువు వద్ద ఘనంగా చాథ్ పూజ

## హాజరైన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్,ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి చెరువు వద్ద బీహార్, జార్ఖండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా జరుపుకునే చాథ్ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు



శ్రీదేవి యాదవ్ ,ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ...కార్తీకమాసంలో చాథ్ పూజ జరుపుకుంటున్నసోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన పండుగల్లో ఒకటైనా ఛాథ్ పూజ ను భూమీమ్మద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య,ఆనందాలను ప్రసాదించమని ప్రార్థించే ఎంతో గొప్ప పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అజయ్ కుమార్ సింగ్, రాం విజయ్ యాదవ్,అంజి షా,ఇందర్జిత్ సింగ్,కృష్ణ సింగ్,జితేందర్ కుమార్,విజయ్ కుమార్,ఉదయ్ కుమార్,డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

# జవహర్‌నగర్‌లో బీజేపీ ప్రచారం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం ఆదివారం జోరుగా సాగింది. ఈ మేరకు పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి ఓట్లడిగారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరిలో కారు స్పీడు

● వాడవాడల ప్రచారంలో దూసుకుపోతున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి.. ● బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు... ● గెలుపు ఖాయం మెజారిటీ యే ధ్యేయం ● బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ● మల్కాజిగిరిలో బీ ఆర్ఎస్ భారీ ర్యాలీ...





మల్కాజిగిరి మేజర్ న్యూస్: మల్కాజిగిరి ప్రజలు బిఆర్ఎస్ పార్టీనే గెలిపించనున్నారని మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి చౌరస్తాలో ఆదివారం బిజెపికి చెందిన చిన్న యాదవ్,టిడిపికి చెందిన బత్తిని నరసింహ గౌడ్ లు వారి అనుచరులతో భారీ ఎత్తున సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తలసాని సాయి యాదవ్,మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు చూస్తున్నారని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృఎద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.పార్టీని నమ్మి పార్టీలో చేరేవారికి సముచిత స్థానాలు ఉంటాయని చెప్పారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో,మల్కాజిగిరిలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అప్పుడే మరోసారి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మూడోసారి ముఖ్యమంత్రిగా ఉంటారని రాష్ట్రాన్ని మరింత అభివృఎద్ధి చేస్తారని తెలిపారు.ఈ చేరికల కంటే ముందు మల్కాజిగిరి చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్,పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఇంచార్జ్ జితేందర్ రెడ్డి,కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,నాయకులు రాము యాదవ్,ఖలీల్, వెంకన్న,వీరేశం యాదవ్ మురళీధర్,జీకే హనుమంతరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల అబద్ధపు మాటలు నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి, ఆగం కావద్దని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపి వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ 131 డివిజన్ అధ్యక్షులు నవీన్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ రావ్ లతోపాటు దాదావు 50 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృఎద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృఎద్ధి చేస్తామన్నారు. యువకులు, మహిళల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు, బీసీ బందు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. బిఆర్ఎస్ విజయంలో యువకులు, మహిళలు ఎంతో కీలకమని ఎన్నికలప్పుడు పగటి వేషగాళ్ళల తిరిగే ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవలన్నారు. ముచ్చటగా మూడవసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు పనిచేసి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో 3వ నెంబర్ పై ఓటర్లంతా ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించేలా పనిచేయాలన్నారు. అనంతరం రహీం, రాజేష్, మహేష్, మున్నా, సాయి, పద్మ, సోనీ, లలిత, లావణ్య, శివకుమార్, ఈశ్వర్, సాయి కిరణ్, రాము, దామోదర్, నరేష్, శంకర్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో అన్మగల్ హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ నియోజకవర్గం పాత జాతీయ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈరోజుకు 50 వ ఆదివారాలు విజయవంతం ఆయన సందర్భంగా పెద్ద ఎత్తున మహనీయునికి పాలాభిషేకం తో పాటు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గౌరవ అధ్యక్షుడు బోడ నరసింహ, అధ్యక్షుడు జెనిగె కుమార్, ప్రధాన కార్యదర్శి జాయ ఈశ్వర్, బోడ యాదయ్య, దుబ్బాక నరసింహ, సూలారం నరసింహ, కొంగరి బాబు, జెనిగె రమేష్, గంగని రాములు, కాటపాక శివకుమార్, బోడ నరసింహ, కాటపాక నరసింహ, దుబ్బాక బిక్షపతి, సూలారం నాగరాజు, బోడ రవి, గుడేటి లింగస్వామి, జెనిగె గిరి, జెనిగె యాదయ్య, గుడ్డేటి యాదగిరి, జయ ధనరాజ్ , మేకం కుమార్ ,గుడేటి సుకునమ్మ, జయ పోన్నమ్మ , చెరుకూరి చైతన్, నల్ల భాను, ఇతర పార్టీ నాయకులు పాల్గొనడం పాల్గొన్నారు.

## దేవేందర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు



అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవేందర్ పుట్టినరోజును ఆయన స్వగృాఎహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవేందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులందరి మధ్య జరిగినందుకు దేవేందర్ ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమనికి నక్క రమేష్, మనోహర్, మల్లేష్ గౌడ్, హంశరం వెంకటేశ్వర్లు ,గంగాధర్, , పోలీసుసత్తయ్య ,పద్మ టపాండురంగం , నామాల కృాఎష్ణ మిత్రబృాఎందం పాల్గొన్నారు.

**(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**

## తెలంగాణ జాతి వైతాళికుడు 'నందిని సిధారెడ్డి'



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :మహాకవి సినారె కళాపీఠం(అధ్యక్షులు మల్లేకేడి రాములు) ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్యఅకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిధారెడ్డికి సినారె జీవనసాఫల్య పురస్కారం ప్రదానం చేసారు.ఘనంగాసత్కరించారు. నందిని సిధారెడ్డి సాహిత్య సమాలోచన కూడా స్ఫూర్తివంతంగా జరిగింది.ఈ కార్యక్రమం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌ల జరిగింది.ప్రముఖ కవి కే.శివారెడ్డి,డా.పోరెడ్డి రంగయ్య, డా.ఏనుగునరసింహారెడ్డి, డా.ఎస్.రఘు, డా.నాళేశ్వరం శంకరం, విరాహత్ అలీ, డా.గంటా జలంధర్‌రెడ్డి, డా.వి.శంకర్,కందుకూరి శ్రీరాములు –సాహితీవేత్తలు పాల్గొన్నారు.మల్లెకేడి రాములు ఆర్టీసీ డ్రైవర్.సినారె జీవితంలో రాములు కేర్‌టేకర్‌గా , ఆయన కారు డ్రైవర్‌గా బాధ్యతలు నిర్వహించారు. జీవితానికి మార్గనిర్దేశనం, వ్యక్తిత్వం,జీవన విలువలు నేర్చుకుంది సినారె వద్దేనని రాములుపేర్కొన్నారు. ఆ స్ఫూర్తితోనే మహాకవి సినారె కళాపీఠంను ఏర్పాటుచేసి సాహితీ,సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాములు పేర్కొన్నారు. ఉద్యమాన్ని కవిత్వాన్ని ప్రేమించిన కవి సిధారెడ్డి అని వక్తలు పేర్కొన్నారు. సిధారెడ్డిని 'కవిత్వపు జయశంకర్'గా అభివర్ణించారు.సిధారెడ్డి కవిత్వం,జీవితం వేరుకాదని ఉద్యమచైతన్యం సిధారె డ్డి కవిత్వంలో ఉందని వక్తలు పేర్కొన్నారు.కవిత్వాని ఆయుధంగా చేసుకుని 5దశాబ్దాలుగా సమాజంలో జరిగిన చారిత్రికపరిణామాలపై సిధారెడ్డి కాలంతోనడుస్తూ కవిత్వం రాయడం ప్రత్యేకమన్నారు.అనేక ఉద్యమాలను తనలో కలుపుకుని ఈ కవి కవిత్వంగా రాసారని అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని సిధారెడ్డి కవిత్వంలో చూడగలమని వక్తలు పేర్కొన్నారు.తెలంగాణ వైతాళికుడు నందిని సిధారెడ్డి అని పేర్కొన్నారు.ప్రగతిశీల మానవతావాది సిధారెడ్డి అని కవులు ప్రశంసించారు. తెలంగాణ సాంస్కృతిక మూలాలు, సంఘర్షన సిధారెడ్డి కవిత్వంలో ఉందని వక్తలు వివరించారు.మనిషి నిలబడాలి,ప్రేమను పంచాలి –అని సిధారెడ్డి స్పందిస్తూ పేర్కొన్నారు.తన బలం మిత్రులేనని అన్నారు. తెలివైన మిత్రుడు కంటే నమ్మకమైన మిత్రుడు ప్రయోజనకారి అన్నాడు.'నిన్ను ప్రేమించని వారి నుండి ద్వేషమే వస్తుందని, ప్రేమించిన వారి నుండే ప్రేమ వస్తుందని'అన్నారు.ఈ భూమి తననుండి ఏది డిమాండ్ చేస్తే దాన్ని ఇచ్చాన ట్లు సిధారె డ్డి పేర్కొన్నారు.

## పనిచేసే వారికి పట్టంకట్టాలి

### కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృాఎద్ధిని చూసి మరోసారి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఇంటింటి గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీ ని మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అరెకపూడి గాంధీ ని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాలనీ అధ్యక్షులు నారాయణరావు,రామరాజు,కిషోర్,ప్రవీణ్ రెడ్డి,సోమేశ్వర్ రెడ్డి,హరి,ఫ్రన్సిస్ రెడ్డి,పమ్, గోపాల్ రెడ్డి, సుబ్బా రాజు, జాంగీర్ , విష్ణు, రమేష్ బాబు, వెంకట్ రెడ్డి, ఈశ్వరరావు, వినోద్, కృాఎష్ణ, రంగారావు, మరియు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతిని. దులు,శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మూడోసారి అధికారం ఖాయం

● ఆరెకపూడి గాంధీ ● బీఆర్ఎస్‌లో జోరందుకున్న చేరికలు ● యువత చూపు బీఆర్ఎస్ వైపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నేటి యువత రాష్ట్రంలో జరిగిన అభివృఎద్ధి చూసి టిఆర్ఎస్ లో జరుగుతున్నారని శేరిలింగంపల్లి టిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకి చెందిన బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు జాన్ ఆద్వర్యంలో 200 మంది కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న యువకులకు అరికెపూడి గాంధీపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గన్ని ఎంతగానో అభివృఎద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృఎద్ధి చేస్తామన్నారు. మంచి పనులు ఎన్నో చేశామని, నిండు మనసు తో ఆశీర్వదించాలని గాంధీ కోరారు., పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే పార్టీకి శ్రీ రామ రక్ష అని , ఈ రోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంద న్నారు. యువత ఈ రోజు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి గా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కంటికి రెప్పలా చూసు కుంటా మని గాంధీ తెలియ చేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. సూచనలు, సలహాలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృఎషి చేస్తామని, శేరిలింగంపల్లి లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని ఆరేకపూడి గాంధీ తెలియచేశారు. ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని ఆయన అన్నారు. బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని గాంధీ పేర్కొన్నారు. అదేవిదంగా ముఖ్య మంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ నిర్మాణము కోసం ఎంతో కృఎషి చేస్తున్నారని ,మైనార్టీ ల సంక్షేమానికి కృఎషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాల తో అలరిస్తున్నరాన్నారు. అందులో భాగంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని , ఆసరా పింఛన్లు ,ఒంటరిమహిళా పింఛన్లు,కెసిఆర్ కిట్,కంటి వెలుగు ,రైతు బంధు ,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు. ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు క్రాంతి కుమార్, గిరిధర్, రోహిత్, మధు మోహన్ , ఆంజనేయులు, లోకేష్, సురేందర్, సోహైల్, సాయి చరణ్, సాయి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాలుకు, సిద్ధాంతాలకు చూచే పార్టీ బిజెపి పార్టీ

హయత్ నగర్ మేజర్ న్యూస్: ఎల్.బి నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిగా బిజెపి గోవా పార్లమెంట్ సభ్యులు,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సదానంద్ ,ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మరియు జిహెచ్ఎంసి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి . పాదయాత్రగా లెక్చరర్స్ కాలనీ రామాలయం లో ప్రత్యేక పూజలు. చేసి పాదయాత్ర ప్రారంభించారు గడపగడపకు ప్రచారంలో పలు కాలనీలలో.లెక్చరర్ కాలనీ. వినాయక నగర్ కాలనీ. పోచమ్మ దేవాలయం . వినాయక్ నగర్ కమిటీ హాల్. వినాయక నగర్ పేస్టు టు. రాజరాజేశ్వరి కాలనీ. పవన్ గిరి కాలనీ . వెంకటేశ్వర . కాలనీ.ఎల్లారెడ్డి కాలనీ. టీచర్స్ కాలనీ. ఆదిత్య నగర్ కాలనీ. కేబీఎన్ రెడ్డి కాలనీ. బొమ్మల గుడి చౌరస్తా. నేతాజీ నగర్ పార్క్. గడప గడప ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి కల్మషం లేకుండా పదవి ఉన్న లేకపోయిన ప్రజా సేవకే అంకితమై . సేవలు అందించే వ్యక్తి అని బిజెపి పార్టీ నుండి అన్ని ఎల్బీనగర్ గడ్డమీద కార్పొరేటర్లను గెలిపించుకున్న ఘనత సామ రంగారెడ్డి అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతు బిజెపి పార్టీకి ఇవ్వాలని ఒక్కసారి అవకాశం ఇస్తే నిర్దిష్టమైన ప్రణాళికలతో ఎల్బీనగర్ లో కార్పొరేటర్లను అందరూ కలిసికట్టుగా పనిచేసే కలుపుకొని వేగంగా అభివృఎద్ధి చేసే దిశగా చూపిస్తామని అన్నారు గడపగడప ప్రచారంలో కాలనీవాసులు ఎంతో అభిమానంతో స్వాగతం



పలుకుతున్నారు మేము చేసిన అభివృఎద్ధిని చూసి ఘన స్వాగతం పలుకుతున్నారని కార్పొరేటర్లుము జిహెచ్ఎంసిల కొట్లాడుతూ నిధులను తన సొంతంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చానని అబద్ధపు మాటలు చెప్పి పబ్బం గడిపిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఓడించాలని బిజెపి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్థానిక కాలనీ వాసులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్,నక్క వెంకటేష్ గౌడ్, వివిధ మోర్చాల డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరిన మొవ్వ సత్యనారాయణ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీజేపీ శేరిలింగంపల్లి టికెట్ ఆశించి భంగపడ్డ బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీతో కలిసి ప్రగతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపుకోసం శాయశక్తుల కృఎషి చేస్తామని, రానున్న



ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆరేకపూడి గాంధీ గెలుపుకోసం కృఎషి చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశాం

**40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి చేశాం: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



ఎల్ బి నగర్ మేజర్ న్యూస్: మహేశ్వరం నియోజకవర్గంలో అర్బన్ ఫారెస్ట్ అభివృఎద్ధి కోసం 40 కోట్లు నిధులు వెచ్చించి, గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశామని విద్యాశాఖ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఆదివారం సరూర్ నగర్ డివిజన్ వివిఎం హోమ్ గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు సెదదిరేలా,స్వచ్ఛమైన గాలి పొందేలా పార్కుల అభివృఎద్ధికి,క్రీడా మైదానాల వద్ద సకల సౌకర్యాలు అభివృఎద్ధి చేశామన్నారు.హైదరాబాద్ మహా నగరంలో గొప్ప విజన్ తో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గములో చెరువుల వద్ద ఓపెన్ జిమ్ లు,చిన్నారులు అడుకోవటానికి క్రీడా పరికరాలు,పచ్చని బయళ్లతో పార్కులను అభివృఎద్ధి చేశామన్నారు. తెల్లవారుజామునే గ్రౌండ్ కు చేరుకున్న చేరుకున్న సబితా ఇంద్రారెడ్డి సంపూర్ణ ఆరోగ్యం కోసం మార్నింగ్ వాక్,జాగింగ్, కసరత్తులు చేస్తున్న సీనియర్ సిటీజన్లు, యువత,మహిళలను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా వారంతా నియోజకవర్గ అభివృఎద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సబితమ్మకు మద్దతు పలికారు..వారి మద్దతుకు ధన్యవాదాలు తెలుపుతూ మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృఎద్ధికి బాటలు వేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ,పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాజీలేని పోరాటం

● జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ● సురేంద్ర యాదవ్ అధ్వర్యం లో మాగంటి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులూ, ఒరిస్సా యువత



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అభివృద్ధి విషయం లో రాజిపడేదేలేదని, సమస్యలు పరిష్కరించడం లో శక్తీ వంచన లేకుండా కృఎషి చేస్తానని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయం లో యూసుఫ్గూడ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏ.సురేంద్ర యాదవ్ అధ్వర్యం లో యూసుఫ్గూడ డివిజన్ వెంకటగిరి కి చెందిన యువకులు గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ పర్యవేక్షణలో మాగంటి గోపీనాథ్ సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. మాగంటి గోపీనాథ్ 50 మంది సభ్యులు కి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మాగంటి గోపీనాథ్ గారు మాట్లాడుతూ అందరు తప్పని సరిగ ఓటు హక్కు ని వినియోగించుకోవాలని దేశానికి నిజమైన నాయకుడు ఎంతో అవసరం అని సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృఎద్ధికి కృఎషి చేయాలన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొతం గులాబీమయం తో ముందుగానే విజయ సంకేతాలు తెలుపుతున్నారు అని తేలిపారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరినవారు బీజేపీ మైనార్టీ అధ్యక్షులు హకీమ్ భాయ్, శ్రీనివాస్, సుమంత్, ఒమర్, అజర్, యూసుఫ్, శంకర్, రవినాథ్, రిజ్వాన్, ఇమ్రాన్, షాకీర్, ఆతీక్, అంజిబాబు, ఫిరోజ్, మన్నన్, అమీన్, వహీద్, అనాస్, జావేద్, షరీఫ్, ఒరిస్సా టీం శంకర్, దివాకర్, దిగంబర్, అశోక్, ప్రఫుల్, సుశాంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్గూడ కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముధిరాజ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు బసవరాజు తధితరులు పాల్గొనారు.

# రామరాజ్యం రావాలంటే బీజేపీ గెలవాలి

● ధర్మాన్ని కాపాడేందుకు బిజెపిని గెలిపించాలి ● దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ ● అవినీతిని తగ్గించేందుకు టిఆర్ఎస్ ను ఓడించాలి ● తెలంగాణలో బీసీ సీఎం సాహసోపేత నిర్ణయం ● కుటుంబ పాలనతో నిర్వీర్యమైన తెలంగాణ ● ప్రజాస్వామ్యంలో కుటుంబ రహిత పాలన జరగాలి ● వ్యవస్థలో ఆదర్శమైన పాలన ఉండాలి ● అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వం ● మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ధర్మాన్ని పాటించాలని తద్వారా రామరాజ్యం సాధ్యమవుతుందని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఉద్దేశించి ఆరోగ్య దాయకమైన ప్రసంగాలు చేస్తున్నారు. దేశం కోసం ధర్మం కోసం పాటుపడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడాలంటే భారతీయ జనతా పార్టీ పరిపాలన రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ధర్మాన్ని కాపాడించేందుకు బ్యాక్ భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది బలిదానాలు చేసుకుంటే భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీగా మారిందని తెలంగాణ ప్రజలకు అప్పులు మిగిలి, అమరవీరుల కుటుంబాలకు ఆత్మఘోష మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్ ప్లేస్ బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్లమయంగా చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికి దక్కిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదర్శవంతమైన పాలన కొనసాగాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిందన్నారు. సమ సమాజ స్థాపన కోసం వ్యవస్థలో జరుగుతున్న రుగ్మతలను రూపుమాపుతూ చట్టబద్ధమైన పాలనతో సమాజానికి మెరుగైన ఆదర్శవంతమైన పాలన అందించాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం అన్నారు. నితిలో కూలకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి బిజెపి అభ్యర్థులకు పట్టం కట్టాలన్నారు. భారతీయ జనతా పార్టీ దళిత వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ ను, ఆదివాసి మహిళను రాష్ట్రపతులుగా చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు భారతీయ జనతా పార్టీకే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో అధిక జనాభా గల బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం సాహోసో పేత నిర్ణయం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని చేస్తున్న సందర్భంగా జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఎం. రవి కుమార్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమా

### బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమాతో పాటు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని పలు బస్తీలు, కాలనీ ల నుండి పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డిల సమక్షంలో బిజెపిలో చేరగా, వారికి ఆయన కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టని పార్టీ బి.ఆర్.ఎస్ అయితే గత మూడేళ్లుగా ఉచితంగా రేషన్ అందిస్తూ మరో 5 ఏళ్ళు పొడిగించిన పార్టీ బిజెపి అని అన్నారు. కరోనా కాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు అందించి దేశ ప్రజలందరినీ రక్షించిన పార్టీ బిజెపి అని అన్నారు. అవినీతిలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ను మించిపోయిందని, అభివృద్ధిలో బిజెపిని అందుకోవడం ఎవరి వల్ల కాదని అన్నారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. పార్టీలో చేరిన వారిలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నుండి రమణారెడ్డి, వివిధ పార్టీల నుండి నాగన్న నరేన్ నరేందర్ కార్తీక్ అండ్ కిరణ్ యాదవ్ టీం తో పాటు సుమారు 500 మంది బిజెపిలో చేరిన వారిలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు నందనం దివాకర్, పరుష వేణు, మోతె శ్రీనివాస్ యాదవ్, గరిగే శేఖర్ ముదిరాజ్, ఏర్వ వెంకట్, జగన్ మోహన్ రావ్, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



### సామ రంగారెడ్డిని గెలిపిద్దాం

**- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించి, మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వివిధ కాలనీలల్లో తిరిగి ఓటర్లను కోరారు. డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీ, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ మారిన గులాబీ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ ప్రజలు రామ్మోహన్ గౌడ్ టాక్స్ కట్టాల్సిన పరిస్థితి ఉంటుందని, ఒక్కరికీ ఒక్కరూ ఎదురుపడితే నువ్వెంత అంటే నువ్వెంతని కొట్లాడుకునే సందర్భాలు ప్రజలు చూశారని ఇప్పుడు ఇరువురి కుటుంబాలు రాజకీయ ప్రయోజనాల కోసం కౌగలింపులు, జన్మజన్మల బంధంలా పలకిరింపులు ఇటువంటి దిగజారుడు గులాబీ పార్టీ రాజకీయాలను ఎల్బీనగర్ ప్రజలు గమనిస్తున్నారని ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. 15 సంవత్సరాలు పైగా రాజీ లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న సామ రంగారెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజల పట్ల ఎన్నికల ప్రచారంలో అపూర్వమైన స్పందన బిజెపి పార్టీకి ఉందని తెలిపారు.

## బడ్స్ అండ్ బ్లూమ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: బడ్స్ అండ్ బ్లూమ్స్ స్కూల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు యాజమాన్యం శశిభూషణ్, శాంతిప్రియ తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాథ ఆశ్రమంలోని చిన్నారులకు బిస్కట్లు, చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు అన్నదానం చేశారు. అంతేగాక అనాధాశ్రమంలోని బాలలకు నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాపై అవగాహన కల్పించారు. ఇకపై వారానికి ఒకసారి ఈవిధంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు శశిభూషణ్, శాంతిప్రియ తెలిపారు.

## భర్త కోసం భార్య ఇంటింటి ప్రచారం

**ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బండి లకుమాదేవి**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించాలని ఆయన సతీమణి బండి లకుమాదేవి కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో ఆదివారం పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. పాదయాత్రకు ముందు బండి లకుమాదేవి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సీనియర్ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావుతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే దర్శనమిస్తుందన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గోరంత అభివృద్ధి చేసి కొండంత ప్రచారం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదని ఆమె విమర్శించారు. ప్రజా సేవ చేసేందుకే బండి రమేష్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆమె వివరించారు. ఏ కాలనీ కి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పార్టీ అని పేర్కొన్నారు కొన్ని పార్టీలు ప్రజలను మభ్యపెట్టే విధంగా చూస్తున్నాయని వాటికి మోసపోవద్దన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి భారి మెజార్టీతో బండి రమేష్ ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, జహంగీర్, మహిళా ప్రెసిడెంట్ మారుతీ, లక్ష్మి, మనీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలతో అభివృద్ధి ఖాయం

### కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట పరిధిలోని బాచుపల్లి ప్రణీత్ ప్రణవ్ వ్యాలీ విల్లాస్ వారి విజ్ఞప్తి మేరకు గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వస్తుందని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## జల్దివిద్యాధర్‌రావు కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్,మేజర్న్యూస్ః విమల సాహితీ ఆధ్వర్యంలో డా.జెల్ది విద్యాధర్ కవితాసంపుటి 'తోటమాలి మాలిమి'ఆవిష్కరణ సభ ఎస్వీకేలో జరిగింది. విమలసాహితీ/జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేసారు. కవిసమ్మేళనం నిర్వహించారు. బిక్కి కృష్ణ, ,ఆచార్యకొలకలూరి ఇనాక్,గోరెటి వెంకన్న,డా. కోయికోటేశ్వరరావు,జీవీరత్నాకర్,శైలజామిత్ర, పెద్దూరి వెంకటదాసు, రోహిణి,మంజుల సూర్య అతిథులుగా పాల్గొన్నారు.

# ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్

- కాన్ఫెడరేషన్, ట్రినిటీ లూథరన్ చర్చి,
- హైదరాబాద్‌లో రోడ్డు ట్రాఫిక్ బాధితుల కోసం ప్రపంచ దినోత్సవం 2023ని నిర్వహించింది






కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్, నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్, రోడ్డు ట్రాఫిక్ బాధితుల కోసం ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్, కూకట్పల్లిలోని ట్రినిటీ లూథరన్ చర్చిలో నవంబర్ 19, 2023న ఒక గంభీరమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడంతోపాటు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపేందుకు ఈ కార్యక్రమం జరిగింది. రోడ్డు ట్రాఫిక్ బాధితుల కోసం ప్రపంచ దినోత్సవం నవంబర్ మూడవ ఆదివారం నాడు నిర్వహించబడే వార్షిక ప్రపంచ ఆచారం. ఇది రోడ్డు ప్రమాదాల యొక్క వినాశకరమైన ప్రభావాన్ని గుర్తుచేస్తుంది, రహదారి భద్రతా చర్యల గురించి అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుంది. ఈ సంవత్సరం, ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ ట్రినిటీ లూథరన్ చర్చి సహకారంతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడానికి చొరవ తీసుకుంది. ఆదివారం చర్చి సేవ ముగింపులో, రెవ. ప్రేమమూర్తి, పారిష్ పాస్టర్, రెవ. తిమోతి, సహాయక. ట్రినిటీ లూథరన్ చర్చి పాస్టర్, రోడ్డు ప్రమాదాల్లో కోల్పోయిన ఆత్మలకు గౌరవం ఇవ్వాలని ప్రార్థనలకు నాయకత్వం వహించారు. కొవ్వొత్తులను జ్ఞాపకార్థం, ఆశకు చిహ్నాలుగా వెలిగించి, చర్చిలో ప్రశాంత వాతావరణాన్ని సృాఎష్టించారు. అంతేకాకుండా, బాధితులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ సమస్త సీఈఓ కిరణ్ సముద్రాల, ఈ సందర్భంగా మాట్లాడుతూ దుఃఖిస్తున్న కుటుంబాలకు ఓదార్పు, శక్తిని అందించడంలో ప్రార్థన, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఓదార్పు, శక్తిని తీసుకురావడానికి ప్రార్థన, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం యొక్క శక్తిని మేము విశ్వసిస్తున్నాము అని చెప్పారు. రహదారి భద్రత సమస్యలను పరిష్కరించడంలో సంస్థ యొక్క నిబద్ధత సామూహిక చర్య యొక్క పరివర్తన శక్తిపై నమ్మకంతో నడపబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, చర్చి యొక్క సమాజం రోడ్డు ప్రమాదాల గురించి వారి వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు, ట్రాఫిక్ నియమ - నిబంధనలపై అవగాహన, కట్టుబడి ఉండవలసిన అవసరాన్ని హైలైట్ చేసింది. రహదారి భద్రతను ప్రోత్సహించే సమిష్టి ప్రయత్నంలో, ట్రాఫిక్ నియమ - నిబంధనలకు ప్రాధాన్యతనిస్తానని, నిర్వహించేందుకు పాల్గొనే వారందరూ ప్రమాణం చేశారు. ట్రినిటీ లూథరన్ చర్చి యొక్క సంఘం చేసిన నిబద్ధత సురక్షితమైన రహదారి వాతావరణాన్ని సృాఎష్టించే దిశగా ఒక చిన్న కానీ ముఖ్యమైన దశగా పనిచేస్తుంది. ట్రినిటీ లూథరన్ చర్చో ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ నిర్వహించిన రోడ్డు ట్రాఫిక్ బాధితుల కోసం ప్రపంచ దినోత్సవం కార్యక్రమం అర్థవంతమైన, ఉద్వేగభరితమైన సందర్భంగా నిరూపించబడింది. జ్ఞాపకార్థం, ప్రార్థన, ప్రతిబింబం కోసం వేదికను అందించడం ద్వారా, ఈ ఈవెంట్ అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, సమాజంపై వాటి ప్రభావాన్ని తగ్గించడం కోసం సమిష్టి కృాఎషిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# బిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీకి వడ్డేపల్లి ఎన్ క్లేవ్ మద్దతు

- పిఎస్ఆర్‌కే భగవాన్ ఆధ్వర్యంలో సమావేశం
- కుల మతాలకు ప్రాంత ప్రాంతాలకు అతీతంగా తరలివచ్చిన వేలాదిమంది
- ఏకగ్రీవంగా మద్దతునిచ్చిన గేటెడ్ కమ్యూనిటీ వాసులు
- హాజరైన కార్పొరేటర్ మాధవరం రోజా రంగారావు
- ఎమ్మెల్యే కుమారుడు పృథ్వి చౌదరి
- టిఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, చంద్రకాంత్, కార్తీ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఆరికపూడి గాంధీకి పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రముఖ సంఘ సేవకులు పి ఎస్ ఆర్ కే భగవాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశానికి వడ్డేపల్లి ఎన్ క్లేవ్ వాసులు వేలాది మంది తరలివచ్చారు. కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ రోజా రంగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. సమావేశాన్ని ఏర్పాటు చేసిన సామాజిక కార్యక్రమాల నిర్మాత సేవా కార్యక్రమాల ప్రదాత ప్రముఖ సంఘ సేవకులు పి ఎస్ ఆర్ కే భగవాన్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి ఆరికపూడి గాంధీ మంచికి మారుపేరు, మంచి నాస్వాదించే మంచితనం పరులు మేలు కోరే అజాత శత్రువు గా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నేపథ్యం ప్రజాసేవ అంకితమైన నాయకుడని కొనియాడారు హారికపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించి మన అభిమానాన్ని చాటాలని ఈ సందర్భంగా వడ్డేపల్లి ఎంక్లేవ్ వాసులను కోరారు. కార్యక్రమంలో బ్రహ్మానంద చారి, అనుపమ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, చంద్రకాంత్, కార్తీక్, రామచంద్రరావు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాము, దుర్గాప్రసాద్, వెంకట్ రావు, ఫణి, నరేంద్ర, వెంకటరమణ, బాలాజీ, రూపేష్, శివరాం, చారి, సీఎం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ జోన్ పరిధిలో 97లక్షల నగదును స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇన్నోవా కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.97లక్షల 30వేల నగదు డబ్బును నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఈ డబ్బును స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నితికా పంత్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాంతానికి చెందిన డ్రైవర్ మందా అనిల్ గౌడ్ (31),మహబూబబాద్ తొర్రూరులోని మేడిపల్లికి చెందిన కార్ డ్రైవర్ ఆర్‌పుల రవి (35)లుకల్సి ఇన్నోవా కారులో రూ.97,30,000ల నగదును డబ్బును తరలించుకుని వెళ్ళుతుండగా, విశ్వాసనీయమైన సమాచారం మేరకు గ్రీన్ ల్యాండ్ ట్రాఫిక్ సిగ్నల్‌వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా,అందులో రూ.97లక్షలకుపైగా డబ్బులు ఉండడంతో,వాటిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు డి.సి.పి. నితికా పంత్ తెలిపారు. ఈదాడి కేసులో పంజాగుట్ట డివిజన్ ఏ.సి.పి. ఎస్.మోహన్‌కుమార్,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్‌రెడ్డి,పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ బి. దుర్గారావు,ఎస్.ఐ.లుఉ బి. ఆశోక్‌రెడ్డి, పి. జ్ఞానదీప్,జి.నవీన్‌తోపాటు డబ్ల్యు.ఎస్.ఐ. కె.భావన సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో బిసి బిడ్డ ఆచారిని గెలిపించుకుందాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కె. జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేసే బిసి బిడ్డ కల్వకుర్తి బిజెపి అభ్యర్ది ఆచారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. జగన్నాదం కోరారు. కల్వకుర్తిలో జరిగే ప్రతి ఎన్నికలో పోటీ చేస్తు కొద్ది ఓట్ల తేడాతో ఓడినా కూడా నిరంతరం ప్రజల్లో ఉంటు ప్రజా సేవకు అంకితమైన ఆచారి గెలుపు బడుగులకు ఎంతో మేలు అన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని ప్రజల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆచారి లాంటి ప్రజల మనిషిని గెలిపించుకోవడం ద్వారా బడుగుల బిడ్డకు అవకాశం కల్పించాలని జగన్నాదం కోరారు. బిజెపి అభ్యర్ది ఆచారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముఖ్యంగా ఆచారి గెలుపు విశ్వకర్మలకు ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# బిజెపికి ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే

## ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే అది బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లేనని విజ్ఞులైన ఎల్బీనగర్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మదు యాష్కి గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాలు, కాలనీల అసోసియేషన్ సభ్యుల సమావేశాలలో ఆయన పాల్గొన్నారు. బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో హరిహరపురం కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్, చైతన్యనగర్, టీచర్స్ కాలనీ వాసులతో సమావేశాలు నిర్వహించి ప్రజా స్వామ్య తెలంగాణ కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యోగేశ్వర్‌రెడ్డి, స్వర్ణమాధవి, సంజీవరెడ్డి, జలందర్‌రెడ్డి, చిన్నయ్య, వినోద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి


## మధు యాష్కి సతీమణి సుచి యాష్కి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్య తెలంగాణ సాధన కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి హస్తం గుర్తుకు ఓటు వేసి బడుగుల నేతను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి మధు యాష్కి గౌడ్ సతీమణి సుచి యాష్కి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ లో మకుటం సుదాశివుడు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐనాల వినయ్ పటేల్ ఆధ్యంలో జరిగిన కార్యక్రమంలో సుచి యాష్కి పాల్గొని నీతి, నిజాయితీ గల నాయకుడు మధు యాష్కి గౌడ్ అని అలాంటి ప్రజా నాయకుడిని గెలిపించుకోవడం ద్వారా సమాజంలో ప్రజాస్వామ్యాన్ని కాపడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ మదు యాష్కి గౌడ్ లాంటి నాయకులు నేటి యువతకు ఎంతో ఆదర్శ వంత నాయకులని అలాంటి నాయకుడి గెలుపుకోసం యువత ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయించాలని కోరారు.

# సబ్బండవర్ణాల సంక్షేమ ప్రదాత సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, ఎవ్వరికీ సాధ్యం కాని విజయాలను సాధించిన ఘనత ఆయనకే దక్కిందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఎస్పి ఇంచార్జ్ సీ.వీ. రత్నం బీఎస్పీ పార్టీ కార్యవర్గ సభ్యులు జీడిమెట్ల గ్రామ బి.ఎస్.పి అధ్యక్షులు వనం రాజు, ఉపాధ్యక్షులు అజ్మీర జగన్ నాయక్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. వీరేంద్ర చారి, కోశాధికారి మనోజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మనోహర్, జిల్లా కార్యదర్శి ఎం .చంద్రమౌళి, జిల్లా ఈసీ మెంబర్లు కనక రాజేష్, సాల్మన్ రాజు, రాహుల్ రాజ్, కే. శ్రీనివాస్ లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. ఎస్. వాసు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అర్హులైన వారికి కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా అభివృాఎద్ధి చేశామని సంక్షేమ పథకాలు అందజేత అనేది నిరంతర ప్రక్రియ కావున రానున్న రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేపడుతున్న అభివృాఎద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు డి. జ్యోతి, ఎం. నాగలక్ష్మి, పి. రోసమ్మ, విజయ, లావణ్య, సునీత, భారతి, సునంద, సుకన్య, బుజ్జమ్మ తో పాటు 100 మంది పురుషులు, మహిళలు. ఈ కార్యక్రమంలో అడబల వెంకటరత్నం, పి మారుతీ నాయుడు, ఫణి కుమార్, కిరణ్ పాల్, ఎన్ రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ సర్కార్‌ని తరిమికొట్టాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్**




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ ట్రైబల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తూ పోడు భూములకు పట్టాలివ్వకుండా, గిరిజనులపై దాడులు చేపిస్తున్న ఈ గులాబీ సర్కార్ని తరిమికొట్టాలని అన్నారు. రెండు నెలల కింద గిరిజన మహిళపై ఎల్బీనగర్ గడ్డమీద జరిగిన పోలీసుల దాడిని ఖండించకపోవడం సరి కదా కనీసం స్పందించకపోవడం ద్వారా గిరిజనులపై వీరుకున్న గౌరవం ఏపాటిదో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లయ్య నాయక్, ప్రకాష్ రాథోడ్, తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా జర్నలిస్టు రంగు వెంకటేష్ గౌడ్ నియామకం

కొంపల్లి మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ (ఎల్ ఏ సి) సభ్యునిగా ఎన్నికైన జర్నలిస్టు రంగు వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం అడ్వైజరీ కమిటీ చైర్మన్ రవి ప్రసాద్చేతుల మీదుగా వెంకటేష్ గౌడ్ కు ఉత్తర్వుల కాపీని అందజేశారు. సనాతన ధర్మం కోసం, టిటిడి తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు సాగుతానని తెలిపారు. జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన మొదటి సర్వసభ్య సమావేశంలో వైకుంఠ ఏకాదశి పర్వదినంపై చర్చించారు. అనంతరం నూతనంగా లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన పలువురికి రవి ప్రసాద్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. గత 22 సంవత్సరాలుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేస్తూ వస్తున్న రంగు వెంకటేష్ గౌడ్ ఎల్ ఏ సి సభ్యునిగా నియమించడంపై పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల పేరుపై ఓ సంస్థను ఏర్పాటు చేసి కరోనా నేపథ్యంలో పలు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై, ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్న వెంకటేష్ గౌడ్ కు తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీలో స్థానం కల్పించడం విశేషమని పలువురు అన్నారు.



# కూరెళ్లకు సత్కారం



-ముషీరాబాద్/రవీంద్రభారతి/,మేజర్న్యూస్ ప్రాజ్ఞిక సీల్‌వెల్ బహుముఖ ప్రజ్ఞాశాలి పురస్కారాన్ని గ్రంథాలయ ఉద్యమకారుడు డా.కూరెళ్ళ విఠలాచార్యకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ప్రాజ్ఞిక ఫౌండేషన్/ప్రాజి క ఆర్ట్స్ అకాడమీ (వ్యవస్థాపకులు ప్రవీణ్ ,ప్రధానకార్యదర్శి పారిజాత ),సీల్‌వెల్ కార్పొరేషన్ ,గంగోత్రి కల్చరల్‌ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్నినిర్వహించింది. సాహితీ శిఖరానికి సత్కార గీతిక శీర్షికన సినీగీతాల విభావరిని నిర్వహించారు. డా.ఎల్లూరి శివారెడ్డి,డా.సముద్రాల వేణుగోపాలాచారి,మార్గం రాజేశ్,దైవజ్ఞశర్మలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని కూరెళ్ళను అభినందించారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు కేపీ వివేకానంద

### కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, వాటిని నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ అందిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు కేపీ వివేకానంద అని డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి మద్దతుగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రెడ్డిస్ ఎవెన్యూ కాలనీలలో నిజాంపేట్ 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గడప గడపకు కాలనీ వాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల సంక్షేమ అభివృాఎద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఎంతగానో తోడ్పాటును అందించారని తెలియజేసారు. మరో సారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, సురేష్ యాదవ్, నాయకులు దశరథ్, తల్లారి సాయి కాలనీ, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రెడ్డీస్ ఎవెన్యూ అధ్యక్షుడు గురునాథ్, సత్యనారాయణ, మురళి, ప్రకాష్, నాగ లక్ష్మి, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

### కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం అని, అందరూ ఏకమయ్యేందుకు కార్తీక మాస వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం భాగ్యనగర్ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హెచ్ఎంటి లోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవాలకు, శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన మహోత్సవాలకు కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘాల నాయకులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృాఎద్ధి చెందాలని, సంక్షేమ సంఘాలతోనే సమాజ అభివృాఎద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అన్ని వర్గాలకి బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ, శెట్టి బలిజ సంఘాల నాయకులు, కుల బందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే సాధ్యం : సుధాకర్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేసే వ్యక్తి అని దుండిగల్ కాంగ్రెస్ నాయకుడు లదిపిర్ల సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో సుధాకర్ తో పాటు మరో 15 మంది నాయకులు బీజేపీలో చేరారు. కుత్బుల్లాపూర్ అభివృా ఎద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మీద నమ్మకం లేదని అన్నారు. బీజేపీ గెలువులో భాగస్వామ్యం అయ్యేందుకే బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు.



# ఖైరతాబాద్‌లో విజయారెడ్డి ప్రచారం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయ రెడ్డి జూబ్లీహిల్స్(జూబ్లీహిల్స్ డివిజన్) లోని ఎంపీ కాలనీ పార్క్ ,రోడ్ నెంబర్ 10లో స్నేహపూర్వక సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు , కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరూ తనని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కాలనీలో ఉన్నటువంటి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని కాలనీవాసులను కోరారు తదుపరి విఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిందో తెలియజేయాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాల్లో (10 పది సంవత్సరాల లో ) పెన్షన్ల కోసం వచ్చిన అప్లికేషన్లు ఎన్ని , వాటిలో ప్రజలకు మంజూరు చేసినవి ఎన్నో తెలియజేయాలని,ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి



వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. గౌరవ పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బీజేపి పార్టీ గెలుపుతోనే ప్రజల కష్టాలు దూరమవుతాయి



### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. తెలంగాణ ప్రజల కష్టాలు తీరలంటే ఒక బీజేపి గెలుపుతోనే అది సాధ్యపడుతుందని కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఓంనగర్, ఎస్పీఆర్‌హిల్స్ , కార్మికనగర్ తదితర బస్తీలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డితో కలిసి అదివారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం చేతిలో కీలుబొమ్మలుగా మారాయి మీ అందరూ గ్రహించండి ఒకనాడు ఓల్డ్‌సిటీ వరకే పరిమితమైన ఎంఐఎం నేడు జూబ్లీహిల్స్ , రాంజేంద్రనగర్‌లో పోటీకు దికుతున్న సందర్భాన్ని గమనిస్తే బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి ఆడుతున్న నాటకం మీఅందరికి అర్ధమవుతుందని పేర్కొన్నారు. పాత నగరంలో వందలాది హిందువుల బస్తీలు ఖాళీ చేయించి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీని గెలిపిస్తే భూ ఆక్రమణలు, రౌడీయాజం పెరిగిపోతుందని ఆయన పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండి అవనీతి పాలన అందిస్తున్న మోదీకి సహాకరించి లంకాల దీపక్ రెడ్డి గెలుపుకు కమలం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం విశ్వకర్మ సంఘం నాయకులు భద్రయ్య, కామేశ్వరరావు, వీరయ్య మరియు కమిటీ సభ్యులు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపి పార్టీ చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నగర అధ్యక్ష్యులు గౌతం రావు, అధికార ప్రతినిధి కొలను సత్యనారాయణ. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, నేతలు చిన్న శ్రీను, ప్రేంకుమార్, బంగారు ప్రశాంత్, డివిజన్ అధ్యక్ష్యులు కనకరాజు, కళ, ప్రమీల, రాందారి బాబు, గణేష్ , చింటు, సుప్రియా గౌడ్, రూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ కుమార్ గెలుపు కోసం షేక్ షాజహాన్ ప్రచారం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువును కాంక్షిస్తూ బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపిస్తే భవిష్యత్తులో కూకట్ నియోజకవర్గం ఆదర్శంగా ఉంటుందన్న సంకేతాలు ఇస్తూ ప్రచారాన్ని చేస్తున్నారు. ఈ సందర్భంగా షేక్ షాజహాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అవినీతి హెచ్ మీరు పోయి కుటుంబ పాలనగా కొనసాగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో కీలక రాజకీయాల్లో పాత్ర పోషిస్తారని తెలిపారు.



చర్లపల్లి డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఉప్పల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గారి గెలువు గురించి వివిధ ఏరియాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేము కలిసిన ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా భారతీయ జనతా పార్టీని గెలిపిస్తామని నీతి నిజాయితీ గల పని చేసే నాయకుడు అయినటువంటి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గారు చట్టసభల్లో ఉండాలని అందరూ కోరుకుంటున్నారు అలాగే రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాడాలని ప్రతి ఒక్కరు ఘంటపదంగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మధురానగర్‌లో నేడు కార్తీక వన భోజన మహోత్సవం

### - శివపార్వతుల కళ్యాణం, సత్యనారాయణస్వామి వ్రతం

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ బి–బ్లాక్‌లో సోమవారం కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, సత్యనారాయణస్వామి వ్రతం ఉంటుందని, ఉదయం 8:30 గంటల నుండే కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. బి–బ్లాక్‌లోని ఫ్లాట్ నెంబర్ 59 వద్ద నిర్వహించే ఈ కార్యక్రమాల్లో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, మహిళలకు పూజకు కావాల్సిన వస్తువులు, ప్రమిదలు, నూనె, వత్తులను పూజ జరుగు స్థలంలో ఇవ్వబడతాయని నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు తెలియజేశారు.

# చర్లపల్లి డివిజన్‌లో గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్



చర్లపల్లి డివిజన్ లో ఉప్పల్ కార్పోరేటర్ రజితక్క గడప గడపకూ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సామాన్యుడి కోసం పని చేస్తుందని, అందరికీ అందుబాటులో ఉంటూ సేవకుడిగా ఉండే మీ పరమేశ్వర్ రెడ్డి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వస్తేనే 4వేల పెన్షన్, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, మీ పిల్లలకు ఉద్యోగాలు, మీ బిడ్డల పెండ్లికి కళ్యాణలక్ష్మికి తోడు తులం బంగారం వంటి పథకాలు అమలవుతాయని, ఎలాంటి అవినీతి లేకుండా మీ ఇంటికి పథకాలు ఇచ్చే బాధ్యత మీ పరమేశ్వర్ రెడ్డిదని కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రజలందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు గౌతంరావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి రాహుల్‌చంద్ర నియోజకవర్గం ఏన్నికల ప్రధాన కార్యాలయాన్ని ఆదివారం బి.జె.పి. హైద రాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతంరావుజీ లాంఛనంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గంలో బి.జె.పి.పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని,వచ్చే ఏన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి రాహుల్‌చంద్ర విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో రాహుల్‌చంద్ర మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇస్తే,నియోజకవర్గం రూపురేఖలను మార్చివేస్తానని,తమ పార్టీ గుర్తు అయిన కమలం పువ్వు గుర్తుకే తమ విలువైన ఓటును వేయాలని ఆయన కోరారు. నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి. కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ప్రసంగిస్తూ నాంపల్లి నియోజకవర్గంలో ఏన్నికలు కేవలంం బి.జె.పి.,మజ్లీస్ పార్టీలమధ్యే కొనసాగుతుందని, ఈ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీకే ఓటువేసి తమ పార్టీ అభ్యర్థి రాహుల్ చంద్రను గెలిపించేందుకు స్థానికులు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ఏ.రమేష్ కుమార్,ముఖేష్,ఆనంద్,రాజు,విజయ్,శ్రీనివాస్,రవి, జగన్నాథ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో సనాతన ధర్మానికి మించిన ధర్మం మరోకటిలేదు

## -సద్గురు ఋతేశ్వర్‌జీ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచంలో సనాతన ధర్మానికి మించిన ధర్మం మరోకటిలేదని, విదేశీయులుసైతం సనాతన ధర్మంవైపు మొగ్గుచూపుతున్నారని,భారతదేశం సనాతన ధర్మానికి పుట్టినిల్లుఅని,సనాతన ధర్మాన్ని ఏవరుకూడ సమాధి చేయలేరని బృందవనంలోని ఆనందరామ్ పీఠం సద్గురు శ్రీఋతేశ్వర్‌జీ మహరాజ్ పిలుపునిచ్చారు. హిందూత్వాన్ని కబళించే శక్తులు చేస్తున్న దాడిని ఏదుర్కొనే సత్తా హైందవ ధర్మంలో ఎంతో ఉందని,దానిని కాపాడుకోవల్సిన బాధ్యత భారతీయ హిందూవులపైనే ఉందని,అందుకు ప్రతి హిందూవు ఆ దిశగా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆదివారం సీతారాంబాగ్‌లోని రామాలయంలో లతామా ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్ల మాధవి లత ఆధ్వర్యంలో గత నెల రోజులకుపైగా కొనసాగుతున్న "భారత భాగ్య సమృద్ధి యజ్ఞం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,యజ్ఞం నిర్వహిస్తున్న మాదవి లత కొంపెల్లను ప్రత్యేకంగా అభినందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సద్గురు ఋతేశ్వర్‌జీ మహరాజ్ మాట్లాడుతూ ఇక్కడి యజ్ఞం కార్యక్రమాన్ని చూస్తుంటే,ఏదో గ్రామీణ ప్రాంతాన్ని సందర్శించి నట్లుగా ఉందని, ఈ యజ్ఞంవల్ల ఈ ప్రాంతం ఎంతో పావనమైందని,అధ్యాత్మిక శోభను నింపిందని, శాంతి,ప్రేమకు నిలయంగా ఈ ప్రాంగణం భాసిల్లుతుందన్నారు. భారతీయ సనాతన సంస్కృతి ధర్మ రక్షణకోసం యజ్ఞం రూపంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం కుటుంబ పరివారం వాతావరణాన్ని చాటుకుంటుందన్నారు. ఉత్తరాది ప్రాంతాల్లో నిర్వహించే యజ్ఞం,హోమంను భాగ్యనగరం నడిబొడ్డున నిర్వహించడం అంతా అశామాషీకాదని,ఈ యజ్ఞంను నిర్వహిస్తున్న నిర్వాహకురాలు మాధవి లత ఎంతో ధన్యురాలని ఆయన ప్రశంసించారు. నాడు విశ్వ గురువుగా పిలుపుబడిన భారతదేశం నేడు విదేశీ భాషలో కూరుకుపోతు ండడం ఎంతో బాధకరమైన విషయమన్నారు. నేడుమాత్రం చాలా మంది బాలలు పాశ్చాత్య నాగరికత మోజులో పడి,తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని,అదే పాశ్చాత్య దేశాలైన అమెరికా,యూరప్,రష్యా దేశాలకు చెందిన పలువురు విదేశీయులు నేడు బృందావనం క్షేత్రానికివచ్చి తెల్లవారు జామున నిద్రచేసి చేతిలో మాల పట్టుకుని శ్రీకృష్ణుడిని ధ్యానిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మన దేశ యువతమాత్రం ఉదయం 9.00 గంటలకు నిద్రలేచి,విలాసవంతమైన జీవనాన్ని గడుపుతున్నారని,ప్రపంచంలో మతాలు ఎన్నో ఉన్నా,భారత్ సనాతన భూమిఅని ఆయన చెప్పారు. సనాతన,సభ్యత,సంస్కృతం రక్షించబడిందని,తమ తరపున సంస్కృతి రక్షణకోసం పాటుపడుతు న్నామని,నాయకులు ఈ భూమినుంచే పుడతారని,నేటి యువత,చిన్నారులు చిన్నపాటి సమస్యవస్తేచాలు ఆత్మహత్యలకు పాల్పడడం ఎంతో దురదృష్టకరమైందన్నారు. ఉత్తమ జీవన విధానాన్ని శ్రీకృష్ణ పరమాత్ముడు భగవత్ గీతాలో వివరించడం జరిగిందని,ధర్మం,అధర్మం యుద్ధంలో గెలుపుమాత్రం చివరికి ధర్మానిదేనని ఆయన ఆయన చెప్పారు. మన భారతీయులు విదేశీ బాషపట్ల మోజుచూపుతూ,మన భారతీయ భాషనుమాత్రం మర్చిపోతున్నారని,విదేశీ భాషవైపు దృష్టిని తగ్గించుకుని,భారతీయ భాషను గౌరవించుకోవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఇంగ్లీషు భాషను వదిలిపెట్టి, మాతృభాషలో మాట్లాడడం అలవాటు చేసుకోవాలని,సనాతన ధర్మం,భారతీయతను నాశనం చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండి,తమ తమ సంస్కృతిని హైందవ సమాజం కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మెకాలే విద్యా విదానం కారణంగా భారతీయ సమాజంలో కొంత మేర ఆత్మనూన్యతాభావం ఏర్పడుతుందని, దీన్ని సమూలంగా మార్చడానికి త్వరలో రాబోయే నూతన విద్యా విధానం దోహదం చేస్తుందన్నారు. భారతీయుల్లో బానిసత్వాన్ని పెంపొందించడానికి నాడు రూపొందించిన ఈ విధానంవల్లనే,నేటి యువత భారతీయ సంస్కృతిక పరంపరను ధ్వంసం చేయడమేగాకుండా సనాతన ధర్మంపై విషం కక్కడం ప్రధాన లక్ష్యంగా ఈ విధానాన్ని రూపొందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ బానిసత్వాన్ని పారద్రోలాంటే హిందూవులు తమ ధర్మానికి ప్రతీకగా భావించే నుదుటిమీద తిలకాన్ని ప్రతినిత్యం ధరించాలని, తాము ధరించిన దుస్తులు ఏవైనా,తాము నివసిస్తున్న దేశం ఏదైనా తాము సనాతన హిందూవనే విషయాన్ని గర్వంగా చెప్పడానికి వీలుకలుగుతుందన్నారు. ఇప్పటికైనా భారతీయులు ముందుకువచ్చి వేల సంవత్సరాల సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు రాష్ట్రాల్లో సాధారణ ఏన్నికలు జరుగుతున్నందున,సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడిని వ్యక్తులు,పార్టీలకుమాత్రమే తమ విలువైన ఓటును వేయాలని,ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఓ బ్రహ్మాస్త్రం లాంటిదని,దేశం విషయంలోనేగాక తమ ఇంట్లోనివారి పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇటీవల కాలంలో హిందూ సనాతన ధర్మంపై దాడులు జరిపే పార్టీలు,నాయకులు ఏక్కువ అయ్యారని,హిందూ ఓటర్లు వీరి గురించి హిందూ ఓటర్లు పట్టించుకోకుండా వదిలేస్తే రేపు ఇంట్లోని ఆడవారు బయటికి తిరిగే పరిస్థితులు ఉండవని ఆయన గుర్తుచేశారు. హైందవులు అయోధ్యలోని శ్రీరామ మందిరంకోసం 500 ఏళ్ళపాటు పోరాడారని, ప్రస్తుతం త్వరలో హిందూవుల కల నేరవేరుతుందని, ఇక వారణాసిలోని కాశీ విశ్వనాథ మందిరంతోపాటు మధురలోని శ్రీకృష్ణ జన్మస్థానం దేవాలయంనుకూడ బానిస సంకెళ్ళనుంచి హైందవ సమాజం విడిపించుకోబోతుందన్నారు. యజ్ఞం నిర్వాహకురాలు మాధవి లత ప్రసంగిస్తూ ఈనెల 27వ తేదిన కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం ఆరు గంటలకు ద్వీప ప్రజ్వలన కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు 101 రూపాయలు చెల్లించి,రిజిస్ట్రేషన చేయించుకోవాలని,ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలుకూడ ద్వీప ప్రజ్వలనతోపాటు నిర్వహిస్తున్నందున హైందవ బంధువులందరు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. అంతకుముందు శ్రీఋతేశ్వర్‌జీ మహరాజ్ బృందం యజ్ఞశాలకు విచ్చేసినపుడు యజ్ఞం నిర్వాహకురాలు మాధవి లత స్వయంగా మహరాజ్‌కు ఘన స్వాగతం పలికి,వారిని ఘనంగా సత్కరించి,ఆశీర్వాదాలు అందుకున్నారు. చివరగా యజ్ఞశాలలో విద్యార్థిణులు నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకురాలు మాధవి లతా ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సద్గురు ఋతేశ్వర్‌జీ మహరాజ్,విశ్వ హిందూ పరిషత్ నాయకులు రామారాజు,బజరంగ్‌దళ్ సంయుక్త ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు టి. యమన్ సింగ్,లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లత ,లతామా ఫౌండేషన్‌కు చెందిన ప్రమోద్‌కుమార్‌తోపాటు భాగ్యనగరానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి





హయత్ నగర్, మేజర్ న్యూస్: కారు గుర్తుకు ఓటు వేయండని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. ఆదివారం ముద్దగోని రామ్మోహన్ గౌడ్ తో కలిసి హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ చిన్న గౌని శ్రీధర్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ ముదిరాజ్, శివ గౌని, అంజలి గౌడ్, మల్లీశ్వర్ రెడ్డి, రాధిక, పుష్ప, జగన్మోహన్ రెడ్డి, రాకేష్, యానాల కృష్ణారెడ్డి, తొండ వెంకటేష్, జేర్పేటి నాగరాజ్, వీరన్న, శివ ముదిరాజ్, గంగానే నాగేష్, పల్లె ముని, మధు ముదిరాజ్, గోవర్ధన్ నాయక్, బాలు నాయక్, పంతు నాయక్, దేవారం నాయక్, మోహన్ నాయక్, స్వామి, గాన్సిరాం, హయత్ నగర్ డివిజన్ రంగనాయకుల గుట్ట వివిధ కాలనీలలో బంజారా కాలనీ, అంబేద్కర్ కాలనీ, సుధీర్ కుమార్ కాలనీ, బాబు జగ్జీవన్ రామ్ కాలనీ, పెద్దమ్మ గుడి కాలనీ, మిదాని కాలనీ, సాయి కాలనీ తో తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధ్బంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపిద్దామని, కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు.

# పరిసర కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనం

## - ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హస్తం గుర్తుకు ఓటు వేయండని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ కోరారు. ఆదివారం ఆయన మద్దతుగా మాతృభూమి ఉత్సవ సమితి, సిటిజన్స్ డెవలప్మెంట్ ఫోరం, నాగోల్ వారి ఆధ్వర్యంలో పరిసర కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి మధు యాష్కీ గౌడ్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం :కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయంగా సోనియా గాంధీ 6 పథకాలను ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆరు గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తోందని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట పరిధిలోని క్రాంతినగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. వారు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ తదితర సమస్యలు గురించి అడిగి తెలుసుకుని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రాజా రెడ్డి, వెంకటేశ్వరరావు, రాజ్ కుమార్, అప్పిరెడ్డి, రాజేందప్రసాద్, వెంకట సుబ్బారావు, కృష్ణా శ్రీనివాస్, శివతో పాటు 100 మంది కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బీసీలు, దళితుల పక్షపాతి బీజేపీ

- రేషన్‌కార్డులు ఇవ్వని కేసీఆర్ కావాలా? ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తున్న మోడీ కావాలా?
- టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారింది..ఎమ్మెల్యే పార్టీ మారిండు..ప్రజల బ్రతుకులు ఏం మారలేదు
- ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి
- సామ రంగారెడ్డికి బీసీ కులాల సమన్వయ వేదిక మద్దతు





దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ బీసీల పక్షపాతి అని ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్ బీసీ కులాల సమన్వయ వేదిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యంలో ఆదివారం సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటిస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి మాట్లాడుతూ..బీసీలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఒక బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని సాహసం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు మొత్తం బీజేపీ వైపే ఉన్నారన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలిస్తూ కేసీఆర్ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. కానీ, ప్రజలు ఆయన మాయ మాటలు విని మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలన్నీ మాటలకే పరిమితమయ్యాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఉన్నాయన్నారు. కానీ, బీజేపీ మ్యానిఫెస్టో మాత్రం నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే వారిని కాకుండా పదవి లేకున్నా ప్రజాసేవలో ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల పక్షపాతిగా వ్యవహరిస్తోందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీజేపీదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట తప్పిన కేసీఆర్ ఓ వైపు ఉన్నాడని, ఎస్సీ రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్న నరేంద్రమోడి మరోవైపు ఉన్నాడని ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 18 కుల వృత్తులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు. రేషన్‌కార్డులు ఇవ్వని కేసీఆర్ ఓ వైపు, పేదలకు మరో ఐదేళ్లు ఉచిత బియ్యం ఇస్తున్న నరేంద్రమోడి మరోవైపు ఉన్నాడని ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కేసీఆర్ టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చాడని, స్థానిక ఎమ్మెల్యే పదవి, ఆస్తుల కోసం పార్టీ మారాడని ప్రజల బ్రతుకులు మాత్రం ఏమీ మారలేదన్నారు. కేసీఆర్ కుటుంబం, అధికార పార్టీకి అమ్ముడుపోయిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుటుంబం ఆస్తులు పెరిగాయి తప్ప ప్రజల స్థితిగతులు ఏమాత్రం మారలేదన్నారు. బీసీబంధు పేరిట కేసీఆర్ ప్రభుత్వం బీసీలను దగా చేసిందన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి సీఎం అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్.కృష్ణయ్య కోసం తాను సీటు త్యాగం చేసి, ఆయనను దగ్గర ఉండి గెలిపించానన్నారు. బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమకారుడికి సముచిత గౌరవం దక్కాలనే ఉద్దేశంతోనే తాను 2014లో కృష్ణయ్యను గెలిపించడం జరిగిందన్నారు. తన త్యాగాన్ని, బీసీల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధతను గుర్తించి ఇప్పుడు బీసీలంతా తనకు మద్దతుగా నిలవాలని కోరారు. సామాజిక స్పృహ కలిగిన జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ, బీసీ నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్ వంటి వారు బీజేపీకి మద్దతు ప్రకటించడాన్ని బట్టి చూస్తే, బీజేపీకి బడుగు బలహీన వర్గాల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అందరికీ అందుబాటులో ఉండే సామ రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బీసీ కులాల నాయకులు అన్నారు.

**★సామాన్యుల రంగారెడ్డిని గెలిపించుకోవాలి : జనసేన ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి శిరీష..** కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రజలను తొక్కుకుంటూ పోతుందని, చెయ్యి గుర్తుకు ఓటు వేస్తే ప్రజల నెత్తిన చెయ్యి పెడుతుందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే ప్రజలను పువ్వులలో పెట్టి చూసుకుంటుందని జనసేన పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి శిరీష అన్నారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఆస్తులు సంపాదించి వాటిని కాపాడుకోవడానికి గెలిచిన తర్వాత పార్టీ మారిన వ్యక్తి ఒక వైపు ఉన్నాడని, గత 16 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని మరోవైపు ఉన్నాడన్నారు. మోసం చేసిన వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలన్నారు. శుభకార్యాలకు కుటుంబ సమేతంగా వెళ్లిన మాదిరిగా నవంబర్ 30న సకుటుంబ సపరివార సమేతంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు వేసి సామాన్యుల సామ రంగారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని శిరీష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ చందర్‌జీ, ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు దశరథ్ పాగర్, పోల్కం ప్రశాంత్ ముదిరాజ్, గడ్డి అన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ప్రకాశ్, కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాజేష్, కొత్తపేట ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి శేఖర్ మాదిగ, చంపాపేట ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రాజు మాదిగ, ఎస్సీ మోర్చా కన్వీనర్ గాందె కిరణ్, రజక సంఘం నాయకులు సందీప్, యాదవ మహాసభ సెక్రటరీ రాకేష్ యాదవ్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు విజయ భాస్కర్, వీరశైవ గంగాయత: సంఘం నాయకులు గాజుల స్వయంప్రకాశ్, శ్రీవైష్ణవ సంఘం నాయకులు తిరునగరి కాంతారావు, పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల వినోద్ నేత, తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర పెరిక సంఘం యువజన నాయకులు దాసరి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక..** ఆదివారం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో సామ రంగారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. బీఆర్ఎస్ బీసీ యూత్ వింగ్ నాయకులు క్రాంతి యాదవ్, బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు అమర్‌జీ, మల్లేష్, నరేష్, యశ్వంత్, నాగరాజుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు.

## గుడిమల్కాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తనకు ఒకసారి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అన్నింటా అభివృద్ధి చేస్తానని, నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలన్ని దశలవారిగా పూర్తిగా పరిష్కరించేందుకు పాటుపడతానని కార్వాన్ బి.జె.పి. ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ కోరారు. ఆదివారం అమర్‌సింగ్ పార్టీ నేతలతో, కార్యకర్తలతోకల్సి గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో,కాలనీల్లో పర్యటించి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి ఈసారి జరిగే ఏన్నికల్లో బి.జె.పి. పార్టీ గుర్తు అయిన కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## జియాగూడ డివిజన్‌లో పర్యటించిన బిఆర్ఎస్ యూత్ లీడర్ మిత్ర అభిషేక్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణకు మద్ధతుగా ఆయన తనయుడు,బి.ఆర్.ఎస్. యూత్ లీడర్ మిత్ర అభిషేక్ జియాగూడ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మిత్ర అభిషేక్ ప్రత్యేకంగా ఓ మటన్ షాప్‌లోకివెళ్ళి స్వయంగా మటన్‌కొట్టి, ఓటర్లనుకల్సి బి.ఆర్.ఎస్.పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మిత్ర అభిషేక్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలంటే బి.ఆర్.ఎస్. పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. సి.ఎం.కె.సి.ఆర్.ను మూడోసారి గెలిపించి, హ్యాట్రిక్ సి.ఎం.గా రికార్డును సృష్టించేందుకు ఓటర్లు అందరు బి.ఆర్.ఎస్. పార్టీకే పట్టంకట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంగర్‌హౌజ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ లంగర్‌హౌజ్‌లోని లక్ష్మినగర్,కిషన్‌గూడ,ప్రశాంత్‌నగర్,జన్మభూమినగర్ తదితర బస్తీల్లో ఆదివారం ఇంటింటికివెళ్ళి స్థానికులనుకల్సి త్వరలో జరిగే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ గుర్తు అయిన పతంగ్ గుర్తుకు మీ విలువైన ఓటువేసి తనను మూడోసారి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్వాన్ నియోజకవర్గంను ఎంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని, మీ బస్తీల్లో ఏదైన సమస్యలు ఉంటే,తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే వాటిని పరిష్కరించే బాధ్యత తనమీద ఉందన్నారు. స్థానిక ప్రజలు వాస్తవాలను గమనించాలని, స్థానిక సమస్యలను పరిష్కరించే సత్తా కేవలం మజ్లీస్ పార్టీలోనే ఉంటుందని,అందుకే మరోసారి తనకే ఓటువేసి గెలిపించాలని ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీకేలో పరంపర- నవల ఆవిష్కరణలో తెలంగాణ సాహిత్యఅకాడమీ ఛైర్మెన్ జూలూరు గౌరీశంకర్‌పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.
**-ముషీరాబాద్‌మేజర్‌న్యూస్**

### భారత్ ఆర్ట్స్ అకాడెమీ, ఏ బి సి ఫౌండేషన్ ల అధ్వర్యంలో భారత్ బాలోత్సవ్-11 పేరిట

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




ముషీరాబాద్.రవీంద్రభారతిమేజర్ న్యూస్ :రవీందభ్రారతి ప్రధాన కేంద్రంలో ఈరోజు భారత్ ఆర్ట్స్ అకాడెమీ, ఎ బి సి ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ బాలోత్సవ్-11 పేరిట ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి భారత్ వరల్డ్ రికార్డ్ అధ్యక్షుడు డాక్టర్ లయన్ కె.వి.రమణ రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిలుగా విచ్చేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త , బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృూఎష్ణ మోహన్ లు మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా నవంబర్ 14న జరువుకునే పిల్లల పండుగ, పిల్లల హక్కులు,చదువు,సంక్షేమం తదితర విషయాలపై అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తుకై తగిన జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. బాల బాలికలను ప్రోత్సహిస్తూ మెమెంటూలను,ప్రశంసా పత్రాలను బహూకరించారు . వివిధ జిల్లాల నుండి విచ్చేసిన బాలలదరూ అబ్బుర పరిచే ప్రదర్శనలతో వీక్షకులను ఆకట్టుకున్నారు. గౌరవ అతిధులుగా శ్రీమతి దీపిక,గిడుగు కాంతి కృూఎష్ణ,రచయిత్రి శశి బాల, అబ్దుల్ రెహమాన్,కుమార్ సంతు,జ్యోతి కులకర్ణి,సంగీత సిస్టర్స్ విజయలక్ష్మి,కృూఎష్ణ ప్రియ,సురేఖ,శ్రీ కృూఎష్ణ,భార్గవి,వసంతశర్మ,వెంకట దుర్గా,వినయ్,మౌనిక,పూజిత,రంజిత్,జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షురాలు లయన్ ల్చాటలితారావు, ఏ బి సి ఫౌండేషన్ అధ్బుత్యక్షుడు లయన్ కె.వి. రమణారావు, రచయిత మారుతి వరుణ్, నాట్యగురువు వ ాగంటి వసుధ,మాగంటి విజజ ఝ్ణతేజ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఎంపి. అసదుద్దీన్ ఓవైసీని నిలదీసిన భీమ్‌రావు బాడా బాధితులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్

హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ ఆదివారం ఉదయం భీమ్‌రావు బాడాను సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ నేత కొమురయ్య ఆధ్వర్యంలో పలువురు నేతలు రోడ్డు ప్రాంతంలో తమకు తగినంత మేరకు సౌకర్యాలు ఏవని,నాణ్యతలేని శ్మశాన వాటికలో నిర్మించిన వాంబే గృహాలల్లోకి తమను తోసివేశారంటూ వారు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమ జీవితాలతో అన్ని పార్టీలు చెలగాటం ఆడాయని,తమను నమ్మించి మోసం చేశాయన్నారు. అనంతరం ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఈసారి నాంపల్లి నియోజకవర్గంనుంచి తమ పార్టీ తరపున ఏమ్మెల్యే అభ్యర్థిగా కొత్తగా మాజీద్ హుస్సేన్‌ను ఎన్నికలబరిలో దించామని,ఆయనకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఏన్నికల కోడ్ ప్రక్రియ పూర్తి కాగానే భీమ్‌రావు బాడాలో ఇండ్ల నిర్మాణం పనులను చేపట్టేందుకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ఎన్టీఆర్‌స్టేడియంలో ఆధ్యాత్మిక శోభతో పరిమళంతో కోటిదీపోత్సవం కొనసాగుతుంది.



సిద్ధేశ్వరానంద భారతి స్వామీజీ కుర్తాళం శ్రీసిద్ధేశ్వర పీఠం,రమ్యానంద భారతి మాతాజీ తిరుపతి శ్రీశక్తిపీఠం, జయేంద్రపురి మహాస్వామీజీ బెంగుళూరు శ్రీశైలాసాశ్రమం -అనుగ్రహ భాషణం చేసారు. గోవిందనామస్మరణ తో భక్తులచే పూజ నిర్వహించారు. తిరుమల శ్రీనివాసకళ్యాణం అనంతరం పల్లకీ వాహనంపై శ్రీనివాసుని ఊరేగించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిగారి సమక్షంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ఆడం విజయ్.

## ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో పాదయాత్రచేసి ఏన్నికల ప్రచారం నిర్వహించిన నాంపల్లి బి.ఆర్.ఎస్. అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆదివారం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని దత్తనగర్,వాల్మీకినగర్,వడ్డర్బస్తీ, ఇందిరానగర్, దత్తాత్రేయనగర్, అంబేద్కర్‌నగర్,శ్యామ్‌నగర్,కిషన్‌బాగ్ ప్రాంతాల్లో ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృూఎష్ణ నగర్ బి బ్లాక్ , సి బ్లాక్ లో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తున్న కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్ తదితరులు. జూబ్లీహిల్స్ / మేజర్ న్యూస్

## బిజెపిని గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి

★భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 19); భారతీయ జనతా పార్టీ నీ గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపటానికి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు ఈసారి అవకాశం ఇవ్వాలని శంకర్ రెడ్డి కోరారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని రఘురాం కాలనీ, మహంకాళి బస్తీలలో, భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బిజెపి శ్రేణులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పవనాలు వీస్తున్నాయని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచితంగా బియ్యం, కరోనా వ్యాక్సిన్, రైతులకు కిసాన్ సామ్మాన్ నిధి సబ్సిడీపై ఎరువులు రేషన్ బియ్యం 29 రూపాయల సబ్సిడీ, వంటగ్యాస్ 400 రూపాయల తగ్గింపులతో సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ ఆలోచనతో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ఎం ప్రభాకర్ రెడ్డి, ఎస్ రవికుమార్, రామిడి శేఖర్ రెడ్డి, లక్ష్మణ్, పి సుధాకర్, నరేష్, అర్జున్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో ఏన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. అభ్యర్థి నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ఓటర్లను కల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని బి.ఆర్.ఎస్.గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ అన్నారు. నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్.నిర్వహించిన రోడ్డు షోకు భారీగా తరలివచ్చిన మహిళలకు,యువతకు,వృద్ధులకు,పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈసారి తనకు భారీ మెజారిటీతో గెలిపిస్తే, గోషామహల్ నియోజకవర్గంను అన్నింటా అభివృద్ధిచేసి,నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.

## హార్డ్ వేర్ పార్కు హటావో....తెలంగాణ బచావో...

★నాదర్గుల్ హార్డ్వేర్ పార్క్ ఎత్తివేయాలని ధర్నా

★కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 19); హార్డ్వేర్ పార్క్ వర్క్ సెంటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పలువురు నాయకులతో కే ఎల్ ఆర్ ధర్నా. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఆదివారం ఉదయం తుక్కుగూడలో తన ఫామ్ హౌస్ వద్ద నాదర్గుల్ హార్డ్వేర్ పార్క్ వర్క్ సెంటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలను విడుదల చేశారు. హార్డ్వేర్ పార్క్ హటావో తెలంగాణ బచావో నినాదంతో ధర్నా లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారులు





దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఉద్యమ కారులు తమ తమ పరిధులలో కాంగ్రెస్ పార్టీ గెలువుకై కృషి చేస్తామని చెప్పారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ తెలిపారు . సోనియా గాంధీ చొరవ వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కూడా సామాన్య ప్రజలకు బడుగు బలహీనవర్గాల ప్రజలకు న్యాయం దక్కలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందలేదని, నిరసనగలాలను అణచివేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ విధానాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మొదటి నుంచి ప్రజల ఆకాంక్షల పునాదిగా తెలంగాణ ఉద్యమకారులు పోరాడుతూనే ఉన్నారన్నారని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ రామగిరి ప్రకాష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలు ప్రజల మన్ననలను చూరగొంటున్నాయని తెలిపారు. ఏఐసీసీ సెక్రెటరీ, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి గెలువుకై కృషి చేస్తామని తెలిపారు. తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తిస్తాం అన్న రాహుల్ గాంధీ హామీతో సహా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల నివాస స్థలాన్ని ఇస్తామని ప్రకటించడం ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేసిందని అన్నారు, అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ గెలువుకై ఉద్యమకారులందరూ కృషి చేస్తారని, గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని తెలియజేశారు, తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ డాక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసమై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, తెలంగాణ ఉద్యమకారులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు నెలకు 25 వేల రూపాయల గౌరవ భృతిని కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులను గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాల్గొన్న వారిలో తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోఆర్డినేటర్ గుర్జని వెంకటేశం గౌడ్, అంతటి ధనుంజయ గౌడ్, టీజేఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, క్రొత్త రవి, శ్రీనివాస్ గౌడ్, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు..

# నియంత పాలనను అంతం చేద్దాం

**- బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య - గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్న బీజేపీ ప్రచారం**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : అమరుల త్యాగాలపై ఏర్పడ్డ తెలంగాణలో నియంత పాలన సాగుతుందని, ఆత్మగౌరవంగల తెలంగాణ ప్రజలు అహంకారాన్ని సహించరని, ఓటు అనే ఆయుధంతో బీజేపీకి పట్టం కట్టడం ఖాయమని బీజేపీ షాద్‌నగర్ అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో అందె బాబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన పలువురికి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో సీసీరోడ్లు, వీధి దీపాలు, రైతు వేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులను తప్పుదారి పట్టిస్తూ పాలన సాగిస్తుందని, కేసీఆర్ నియంత పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పదేళ్లల్లో ప్రజలకు కేసీఆర్ చేసిందేమీలేదని, కరోనా కష్టకాలంలో ప్రజలకు మోడీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కరోనా కాలం నుంచి నేటి వరకు బీజేపీ నిరుపేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి, గృహలక్ష్మీ, డబుల్ బెడ్‌రూంలు, ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని, ఆయా రంగాల్లో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామన్నారు. దేశంలో సుస్థిరమైన పాలనను అందజేస్తున్న బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. 40ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎలాంటి మచ్చలేకుండా మెలిగాలనని, ప్రజలు ఆదరించి గెలిపిస్తే స్వచ్ఛమైన మనస్సుతో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు అంచ రాములు, కుడుముల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు నూకలు చెల్లిపోయాయి

**-కాంగ్రెస్ ఈ దేశానికి పట్టిన ఏలినాటి శని -బీఆర్ఎస్ అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదే. నోముల దయానంద్**



అబ్దుల్లాపూర్ మెట్ ,మేజర్ న్యూస్( నవంబర్19): ఇబ్రహీంపట్నం నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అదివారం తుర్కయాంజాల్ మునిసిపాలిటీ పరిధిలోని సుందర య్యనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్, స్వాగత్ హోటల్, కమ్మగూడ,రాగన్న గూడ, పాటిగూడ, సురజ్ నగర్ కాలనీ , యంజాల్ ,మన్నెగూడ, బ్రాహ్మణపల్లి, ఉమర్ ఖాన్ గూడ గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడి భూముల్ని అమ్ముకొని సిద్దిపేట, సిరిసిల్ల ను అభివృద్ధి చేసుకుంటే మరి ఇక్కడి మా ప్రాంత ప్రజలు ఏమై పోవాలని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కనీసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తిరుమల హిల్స్ లో మంచిరెడ్డి ఇల్లు, మల్‌రెడ్డి ఇల్లు కలిసే ఉంటాయని, ఇద్దరి మధ్యలో కొట్టుకునేంత వైరం ఉంటే అక్కడ కొట్టుకోకుండా ఇక్కడికొచ్చి కార్యకర్తలను రెచ్చగొడుతూ ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదేనని విమర్శించారు. బీఆర్ఎస్ ధనప్రవాహంతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలలో డజను మంది కట్టప్పలు ఉన్నారని అన్నారు. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలంటే బిజెపికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో నాయకులు పోరెడ్డి నర్సింహా రెడ్డి, అర్జున్ రెడ్డి, బిజెపి తుర్కయాంజాల్ మునిసిపల్ అధ్యక్షులు నర్సింహ్మా గౌడ్, పురుషోత్తం, దేవేందర్, ప్రేమ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు రమేష్, ఎస్‌టి మోర్చా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ ,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్ గౌడ్, మునిసిపల్ యువమోర్చా ఓబిసి జనరల్ సెక్రటరీ అజయ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూళ్ల వసంత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మను గెలిపించాలని ప్రచారం



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని రాష్ట్ర బంజార సేన నాయకులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల సార్లరావులపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, సీనియర్ నాయకులు బాలు నాయక్ ,వార్డు సభ్యులు శ్రీనివాస్ నాయక్, సామ్య నాయక్, మోహన్ లాల్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, రాజేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే నా మంత్రం - సేవా నా మార్గం



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : అభివృద్ధే తన మంత్రమని, సేవే తన మార్గమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మరక కూడా అంటకుండా నడుచుకున్నానని వివరించారు. ఆదివారం గండిపేట్ మండల కోకాపేట్, నార్సింగి, గండిపేట్ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రధానంగా అపార్టుమెంట్స్, సిగ్నిచర్ విల్లాస్ కేఫ్ సహా వివిధ అపార్టుమెంట్‌లకు వెళ్లి అక్కడి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్ వాసులు తమ తమ ఏరియాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను తోకల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి మార్గాన్ని ఎంచుకొని సేవా తత్వంతో ముందుకెళ్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డికే తాము మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. అపార్టుమెంట్‌వాసుల ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నార్సింగి కార్పొరేటర్ ఆదిత్యరెడ్డి, నార్సింగి మండల అధ్యక్షుడు భిక్షపతి, మాజీ మండలాధ్యక్షులు నాగేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శివరాజ్, బీజేపీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తోనే సాధ్యం



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 19):రాజేంద్రనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే భారాసతోనే సాధ్యమని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి ధర్మా రెడ్డి,పలుగుచెరువు మహేష్ అన్నారు.రాజేంద్రనగర్ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్,బన్సీలాల్ నగర్,ధోభీ బస్తీ,వర్మ కాలనీశ్రీ కృష్ణ సాయి,కృష్ణ కాలనీలతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి, పలుగు చెరువు మహేష్ లు మాట్లాడుతూ...రాజేంద్రనగర్ అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే సాధ్యమని, నియోజకవర్గాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేశారన్నారు.నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రకాష్ గౌడ్ అని తెలిపారు. ఏదైనా పని చేయాలనుకుంటే పట్టు విడవని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వ్యవహరిస్తారని తెలిపారు.భాజపా నాయకులు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రాజేంద్రనగర్ లో కోట్లు ఉన్న ఓ వ్యక్తి రాజకీయం చేయడానికి వచ్చారని, డబ్బు ఉంటే కాదు..ప్రజల గుండెల్లో ఉండాలి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.భాజపా అభ్యర్థి గెలిస్తే నియోజవర్గం అభివృద్ధి ఉండదన్నారు.మరోసారి భారాస సర్కారు ఏర్పడుతుందని..రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉంటుందో రాజేంద్రనగర్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రాజేంద్రనగర్ ఇది వరకు ఎలా ఉండేది..ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని కోరారు. మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి భారాసకు అవకాశం ఇవ్వాలన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే భారాస ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి చేస్తున్నాడని వివరించారు.సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల పక్షాన పనిచేస్తున్న భారాసను గెలిపించాలని కోరారు.తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలోఅన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారు. ఇతఎవరు ఎన్ని రకాలుగా ప్రజలను ప్రలోభాలకు గురిచేసినా భారాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయని వారు అన్నారు.మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మళ్లీ గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.